గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 హైదరాబాదు—దక్కన్. REGISTERED No. M. 2185

సంపుటము ౨ } ప్రభవ సంవత్సర జ్యేష్ఠ శు॥ ౧౫ బుధవారము. (౧౫ జూన్ ౧౯౨౭) { సంచిక ౧౨.

సంఘ సంస్కార మహా సభ

సమ్మానిత సంఘాధ్యక్షుని స్వాగతోపన్యాసము

ప్రతివ్యక్తికిని, సంఘమునకును, అప్పుడప్పుడు తన స్థితిగతులగూర్చి విచారించుకొని సంస్కరించుకొను టావశ్యకము. లోపములున్న కాలానుగుణ్యముగ మార్చుకొనవలయును. ఇదియే జీవిత లక్షణము. ఇట్లు గాకున్న ఏ సంఘమయినను, ఏ జాతియయినను, చిరకాలము మంచి స్థితియందుండ జాలదు. హిందూ సంఘ మింత పతన స్థితియందున్నను ఇంతవరకు నిలచియుండుటకు కారణము అప్పుడప్పుడు సక్రమ పద్ధతులపైన జీవిత విధానమునందు మార్పులు గావించుటయే యున్నది. ఇందువలననే హిందువులు ఆచారములకే శాస్త్రములకన్న ప్రాధాన్య మొసంగుచున్నారు.

మన పూర్వులు తమ సంతానములయందు జీవిత లక్షణములుండవలయునని తలంచియు, వారి సభ్యత చిరస్థాయిగ నుండవలయునని తలంచియే కాలానుగుణముగ మార్పుజెందకుండ శాస్త్రములనే నమ్ముకొని యుండలేదు. ప్రతి వస్తువునందు మార్పు కలుగుచుండ మన జీవిత విధానమునందు మార్పు గావించుట ముఖ్యము. మన సంఘము చక్కని స్థితియందున్నపుడు కొందఱు సంఘమును తమ అధికార బలముచే శాసించి తగు సంస్కరణములు చేయుచుండువారు. కాని ఇప్పుడట్టి అధికారబలము లేదు. ప్రస్తుత ఆచారములను దురాచారములని తలంచియు తగు సంస్కరణములు చేయుటకు ధైర్యములేక నిర్జీవులవలె ప్రవాహమునం గొట్టుకొని పోవుచున్నారు.

పూర్వకాలమున సంస్కారములు లేకున్నను జరుగుచుండెను. ఏలయన ఆ కాలమున ఇతర జాతులతో పోటీ లేకుండెను. ఇప్పుడు కాలము త్వరితగతి బొందినది. జీవితావసరముల ప్రయత్నమునందు సమయానుకూలము మార్పులు జేయకున్న మన నాశనము [illegible]. ప్రపంచమునందు ప్రతిజాతియు మంచి స్థితియందున్నది. అన్నిజాతులు కాలానుగుణ్యముగ మార్పులు జేయుచున్నారు. భారత దేశమున హిందూ స్త్రీలయందలి లోపములు సంస్కరించుటకు కొందఱు మహాశయులు ప్రాణమొసగిరి. వారు తమ యుద్దేశములయందు కృతార్థులయిరి. రాజారామమోహనరాయి, స్వామి వివేకానంద, స్వామి రామకృష్ణ, స్వామిరామతీర్థ, స్వామి దయానందసరస్వతి, న్యాయమూర్తి రానడే, పండిత [illegible] మొదలగు వారు గలరు. వీరు జేసిన సంస్కారములు అందరికిని విదితమే. ఈ కాలమున వ్యక్తుల కృషి ఫలించుట లేదు. కాన సంఘమువారి ప్రయత్నము కావలసియున్నది. బ్రిటిషు ఇండియాయందు సుమారు [illegible] సంవత్సరములనుండి ఇట్టి మహా సభలు జరుగుచునే యున్నవి.

నిజాం రాష్ట్రమున కొందఱు మహాశయులీ విషయమున ప్రయత్నించి యున్నారు. వారిలో డాక్టరు అఘోరనాథ్, రాయి బాల్ముకుంద్, వినురిరాజ మొదలియారు, రామచంద్రం పిళ్లెగారు ముఖ్యులు. డాక్టరు అఘోరనాథ్ గారు నిజాం రాష్ట్రమునందు సంఘ సంస్కారమునకు పునాది వేసినవారు. రాయి బాల్ముకుందు గారీ విషయమున చాల శ్రద్ధ వహించెను. అస్పృశ్యులయెడ వారికున్న వాత్సల్యము సర్వజన విదితమే. వారు వ్రాసియుంచిన మరణ శాసనము, తమ దేహమును అస్పృశ్యులకొప్పగించుటయు, భారతదేశమంతటను ప్రసిద్ధిబడసినది. ఈ రీతి వినురిరాజ మొదలియారు, రామచంద్రం పిళ్లెగారు తమ జీవితమును సంస్కారమునకై అర్పించియుండిరి.

ఈ సంఘ సంస్కార సభయొక్క ప్రథమ సమావేశము ౧౯౧౭ మున నాందేడునందు శ్రీ సాధు [illegible] మహరాజగారి అధ్యక్షత క్రింద, ద్వితీయ సమావేశము ౧౯౧౮ మున హనుమకొండయందు న్యాయమూర్తి కేశవరావుగారి యాజమాన్యమునను, తృతీయ సమావేశము నాందేడునందు ధర్మవీర వామన్ నాయకుగారి అధ్యక్షతను. చతుర్థ సమావేశము హైదరాబాదు నగరమున ప్రొఫెసరు [illegible] యాజమాన్యమునను, పంచమ సమావేశము గుల్బర్గా పట్టణమున యం. ఆర్. జయకరుగారి అధ్యక్షతక్రింద జరిగినవి.

ఇంతవరకు జరిగిన సభలు క్రమముగా జరుగునట్లు తోడ్పడిన మహాశయులలో ముఖ్యులు రాఘవేంద్రరావు శర్మగారు. వారు నేడీ మహాసభయందు లేనందున మన [illegible] వారిపై ప్రకటించుచున్నది. వారీసభయందు లేకపోయినను వారి హృదయము ఇచ్చటనే యున్నది. వారు హైదరాబాదు యందున్నప్పుడు ఈసభ [illegible] పరియైన సమావేశమగుచుండెను.

ఈ సమావేశమునందు ప్రవేశపెట్టబడు తీర్మానములు రాజకీయములు, మతవిషయములకును సంబంధించి యుండునని కొందఱు వాదించుచున్నారు. ఆ విషయములు రాజకీయ, మత, సాంఘిక దృష్టితో ఆలోచింపవచ్చునని తెలుపుచున్నారు. రాజకీయ, మత సభల యందీ విషయములు చర్చింపబడుచున్న కతన ఈ సాంఘిక సభయందు విచారింపవలసిన కారణము గన్పట్టుటలేదు.

భారతదేశమునందును, ప్రత్యేకముగ నిజాం రాష్ట్రమునందును, అధికారులు చెప్పుచున్నట్టు హిందువులయందు సంఘము లేదు. హిందువుల మతాచారములు సంస్కరించి, తగు సంస్కారములు ప్రవేశపెట్టుటకే మత సంఘము లేదు. మత విషయమునందు ప్రభుత్వము జోక్యము గలిగించుకొనదు. మహమ్మదీయుల మత విషయముల గూర్చి అప్పుడప్పుడు ఆజ్ఞాపత్రములు ప్రకటింపబడును. నిజాం రాష్ట్రము మతసంబంధమగు పండితులు, శాస్త్రులను నియమించు [illegible] లేదు. ప్రభుత్వము [illegible] రాజకీయము [illegible]

ఈ నిజాం రాష్ట్రమున [illegible] సంవత్సరములనుండి ఒక రాజకీయసభ [illegible] సాంఘిక సభలు, విద్యావిషయక [illegible] సారస్వత [illegible] తెలుగునని [illegible] ఇతర దేశముల దృష్టియందు, ఇతర భిన్న రాష్ట్రముల వారిచేతను, చిన్నచూపు జూడబడుచున్నాము. కనుక సాంఘిక విషయములు మత, రాజకీయ దృష్టితో [illegible] రాజకీయ సభలగూర్చి [illegible] ఎంచి, అస్పృశ్యులను [illegible] నియమింప వలయును. [illegible] ఇంతవరకు సాంఘిక విషయముల యందు గలుగుచున్న అడ్డంకులు తొలగి పోగలవు. ఏలయన [illegible] విఘ్నములు [illegible] చేయుచున్నాము.

మన సంఘమునందలి బ్రాహ్మణు ప్రౌఢవివాహములు జరుగుచుండెను. ఇప్పుడన్నియో చిన్న వయస్కులగు బాలికల బొమ్మల పెండ్లిండ్లు చేయుచున్నారు. ఇతర దేశీయులు మనల నగుబాటు చేయుటయేగాక మన సాంఘిక స్థితి చెడిపోవుచున్నది. మన బ్రాహ్మణులు విదేశములకు విద్యనభ్యసించి వచ్చినవారు మహమ్మదీయ దేశము కేగి మతభ్రష్టులగుదురని తలంచుచున్నారు. ఇంగ్లాండు మనవారలు విద్యాభివృద్ధియందు ముందు బడయున్నారు. దేశమునకు తీరని నష్టము కలుగుచున్నది. ధనవంతులగు వారు సహాయము చేయుటలేకున్నారు.

మన పూర్వులు కేవలము అహింసయే యుంచి మాంసభక్షణము వారించి హింసించుట పాపమని తలంచువారు. కాని ఇప్పుడు వేలకొలది విధముల అహింసావాదము పరిత్యజించుచున్నారు. వారిని దగ్గరించుటకు మనము ప్రయత్నించలేదు. మనపూర్వుల యొక్క పవిత్ర హిందూ ధర్మమునుగూడ ఒప్పుకొనియున్నారు. వారి సంతతి వారమగు మనము వేరుకొట్టుకొని పోవలెనా. ఆ వ్యత్యాసములుగా గర్వించినారు. మనుష్యత్వము లేనివారుగా మూర్ఖులనుండి కూడ వివాదముల చేయుచున్నారు. ఏమి సోదరుల వివాదముల జూచుచు ఆగౌరవముగా కలహములలో చిక్కుపడుట.

నేపాళము, ఖబిలు మున్నగు రాష్ట్రములయందు ప్రాణులను స్త్రీలను ఆదరించుచున్నారు. మహమ్మదీయుల గోవధయు చేయుచున్నారు. వారికి ప్రోత్సాహమిచ్చి విద్యనభ్యసింపజేయుచున్నారు. ఇతర దేశములకన్న మనము మానవు దేయుచున్నారని ప్రసిద్ధి అయినను అనాథ బాలురకు సహాయము జేయుటలేదు. అమెరికా, ఇంగ్లాండు మున్నగు దేశములయందు అనాథ శరణాలయములు స్థాపించి సహాయపడుచున్నారు. మనము సహాయము జేయకుండుటచే వారితర మతములయందు చేరుచున్నారు.

మొత్తముపైన హిందువులు బ్రిటిషు ఇండియాయందున, ముఖ్యముగ నిజాం రాష్ట్రమునందును దిన దినక్రమము పతనమొందుచున్నాము. సంఖ్యకూడ తగ్గుచున్నది. బీదలమగుచున్నాము. దేహబలము క్షీణించుచున్నది. కలహములు పెరుగుచున్నవి. విదేశీయులు చులకన చేయుచున్నారు.

నిజాంరాష్ట్రమున హిందువులు నూటికి ౮౫ గురు. జనసంఖ్య ౧౧ లక్షలు మాత్రమే పెరిగినది. కూలిపనితప్ప మిగత వృత్తులయందు మనవారి సంఖ్య తగ్గుచున్నది. ముందిదేరీతియున్న మనము క్షీణించిపోయి మహమ్మదీయ సంతానమని చెప్పుటకు కూడ అవకాశము లేకుండును.

విద్యకొరకు మన ప్రభుత్వమువారు ప్రతిసంవత్సరము ౮౦ లక్షల రూపాయలు వెచ్చించుచున్నారు. అయినను మన దేశమునందు చదువు వచ్చినవారు నూటికి ముగ్గురు. మైసూరులో ౧౦ గురు, బరోడాయందు ౧౪ గురు, ట్రావెన్కోరునందు ౩౫ గురు, కొచ్చిన్ నందు ౩౨ గురు విద్యావంతులు. హిందువుల సంఖ్య ఇతరులకన్న అధికము. ఐనప్పటికిని విద్యాధికుల వారిలో స్వల్పము. మనము వృద్ధిపొందవలయునన్న దేశమునందు వ్యాపించియున్న అంధకారమును పటాపంచలు చేయవలయును. విద్యావిషయక సంస్కరణలను గాను మన రాష్ట్రమున సొకసంఘ మేర్పరచుట యుక్తము. వీరు తగుఏర్పాట్లు ప్రవేశపెట్టుచుండవలయును. ప్రభుత్వమువారు వెచ్చించుచున్న ధనము యుపయోగపడి విద్యాధికుల సంఖ్య హెచ్చుగలదని నమ్మకము గలదు. అస్పృశ్యత తొలగింపవలయును. స్త్రీల విద్యకొరకు తగు ఏర్పాట్లు చేయవలయును. ఉన్నత విద్య పొందుటకు మనవారలగు విదేశముల కంపవలయును. విధవల కొరకు తగుఏర్పాట్లు జేయవలయును. పునర్వివాహములు జేసికొనువారి నాటంక పరచకూడదు. దేశమభివృద్ధి జెందవలయునన్న, అంతఃకలహములు నశించవలెను. పరస్పర మైత్రి అవసరము. కాన మహమ్మదీయులను క్రైస్తవులతోను మైత్రి అవసరము.

ఏమైనప్పటికిని నిజాం రాష్ట్రవాసుల ఐకమత్యము కొరకు నిరంతరము పాటుపడుచుండవలయును. ఈ మహాసభయందు గీతావాక్యమగు, „కర్మణ్యేవాధికారస్తే మాఫలేషు కదాచన” సూత్రము ననుసరించుదురని నమ్ముచున్నాను. మీరెల్లరు శాంతచిత్తులయి తీర్మానములు చర్చించెదరని కోరుచున్నాను. పరమేశ్వరుడు సభకు జయప్రదముగ జేయుగాక!

ఆరవ హిందూ సంఘ సంస్కార సభ

హైదరాబాదు

శ్రీమతి సరళాదేవీ చౌధరాణీగారి అధ్యక్షోపన్యాసము

హిందూ జాతియైక్యతకు సంస్కార సభలు విశేషముగా సాయపడును. హిమాలయ శిఖరములపై గాని, మధ్యహిందూస్థాన మైదానములందుగాని, దక్షిణ మందలి నారికేళచ్ఛాయలందుగాని జరుగుసభలలో నొకే ఐకమత్యభావ గనబడుచున్నది. మనల నందఱ ముకు హానిసలుగునట్లు చేసిన మనోదౌర్బల్యమంతట నొకేరీతిగా గనబడుచున్నది. బుద్ధిబలమందు చురుకుద నమును జూపించు మనపెద్దలు రాజకీయ విషయము లందు ప్రజ్ఞాపడియుండుట చాల చిత్రము.

సంస్కారాన సరమెందులకు? హిందూసంఘ నిర్మాణము భూపతనమగుటకు కారణమేమి? సంస్కారపద్ధతులను నిర్ణయించుటకు పూర్వమిట్టి ప్రశ్నలను మన మాలోచింపవలసి యున్నది.

ఉత్తరమందున్నట్టి నన్ను పిలిపించిన యీదాక్షిణాత్యులు నాకు సత్యమని తోచిన విషయముల వెల్లడించిన నన్యథా భావింపకుందురు గాక. మన సంఘము యొక్క పతనమునకు కారణము బ్రాహ్మణులే. ఎప్పుడు బ్రాహ్మణత్వమునకు మారుగా బ్రాహ్మణుడే సంఘనాయకు డయ్యెనో యప్పుడే పతన మారంభమయ్యెను. స్వార్థత్యాగియైన నాయకు డెప్పుడు స్వార్థపరత్వముచే నాత్మను దాస్యమునకు లొంగజేసెనో, యప్పుడే తాను మొదలు తనతృష్ణకు లేని జనులయందు లంచ కొనెను. పిమ్మట విదేశ దండయాత్రికులకు లోబడునట్లు చేసెను. ప్రాచీన బ్రాహ్మణ్య నాగరకతయందు, శాస్త్రకారులు, పండితులు, సేనాపతులు, అందఱు బ్రాహ్మణులే యుండిరి. జనుల వర్ణాశ్రమాచారములు శాస్త్రరూపమున ఘనుప్రకాశించెను. తత్కాలమందలి యనేక అటవికులు నేటి సంతాల్, కోల్ మున్నగు నటవి జాతులవలెనే యనాగరకతాస్థితియందుండుటచే నార్యులు వారితో సంబంధము లేనివారై సంఘమందు నాగరికత అవ్యక్తమగునని యెంచుటచే వర్ణాశ్రమ ధర్మముల కొవ్వాడు కాదగిన అయినను నాజాతుల నంటరాదని చెప్పినవారు కారు. వారిని చతుర్థజాతిగా నేర్పాటు చేసి రిని.

వేదము లందిట్లున్నది: దేవుడు ఉపన్యసించెను, నాలుగు వర్ణము లుత్పత్తియయ్యెను. ఆర్యాలకాలమందు బ్రాహ్మణుడు దేవుని బదులుగా తానే పంచమవర్ణమును (అంటరాని జాతిని) సృష్టి చేసెను.

శూద్రులతో నార్యులు సంబంధము చేయకున్న ప్రాచీన కాలమందట్టి సంబంధములు చేసిన వారిని నిట్టివేను. క్షత్రియతిత్వమును గోవవరాజు అశ్వమేధయజ్ఞము చేయుకొని గాంధారి రాజులవంటి యనార్య రాజుల బిడ్డల సందేహించక వివాహమాడు చుండెను. బ్రాహ్మణోత్తములు క్షత్రియుల బిడ్డల పెండ్లియాడు చుండిరి.

నేటి కాలమున నస్పృశ్యతను తొలగించిన బ్రాహ్మణుల స్థితిక నష్టమని యొకతప్పు డాక్షేపణ చేయబడుచున్నది. విషయ సత్య సమాలోచనాశక్తి నేడెంత క్షీణించినదో కనుడు. సైతిక సేవయందే సంఘమున బ్రాహ్మణుని విలువ. దీనిలో నతడు తన ధర్మము తప్పిన తానొక సాధారణుడగును. బ్రాహ్మణత్వమునకు బుద్ధి చాకచక్యముమాత్రమే యుండిన చాలదు. ఆధ్యాత్మిక జ్ఞానమతని కవసరము. పతితులైన వారిను ద్ధరించుట బ్రాహ్మణుని ముఖ్య కర్తవ్యమై యుండి యుండవలసినది. ఈ జన్మ స్వత్వమునతడు వదలి సంఘ న నితర జాతులేపని చేయుచున్నవి.

బ్రాహ్మణ స్త్రీపురుషులు పరిశుభ్రత, చాకచక్యము నేర్పుకొనుటయే కాక మలినుల శుభ్రులజేయుట, మోటు వారిని నాగరికులుగా జేయుటయు నేర్పుకొనవలయును. అగస్త్యుడు అటవికులైన యనార్యుల నార్యులనుగా సంస్కరించి చూపిన మార్గమును బ్రాహ్మణులు మఱచి సంఘములో తామేమియు పనిచేయుట మానినారు. తాము పరులకు విద్య నేర్పించుటకు మారుగా దురదృష్టులైన లేమికన్న తక్కువ జాతివారి కెవ్వరు సహాయము చేయుదురో వారి హింసించిరి. ఏ బ్రాహ్మణుడు కోరిన వారికి సాయపడలేదో యట్టి వానిని హీనముగా చూడవలసి యుండెను. అదినుండియు నిమ్న స్థితిలోనుండిన పంచముని కన్న బ్రాహ్మణమున్నత స్థితినుండి పతితుడగుట చాల శోచనీయము. కావున జ్ఞానము, దూరదృష్టి, స్వార్థత్యాగ పరాయణతను వదలుకొనిన బ్రాహ్మణులను మొట్టమొదట సంస్కరింప వలయును.

ఎవ్వని దృష్టి విశాలమైనదో, ఎవ్వని ప్రేమ యందఱపై సమముగా నెలకొంప బడినదో, ఎవ్వని శాసనములతి నీచునికైన నభివృద్ధికి తావొసగునో యట్టివాడే ధర్మాధికారి యగుట కర్హుడు. జన్మమే ప్రధానము గాక పూర్వమునందు తపస్యముచే (ఆత్మశిక్ష) బ్రాహ్మణమునంద నియమించెను. పుట్టుకచే బ్రాహ్మణుడై యితరుల చేయు పనులందు దూరువాడందఱి సాటివాడే.

బ్రాహ్మణత్వము యొక్క ముఖ్య సారాంశమేమనగా ప్రాపంచిక వైముఖ్యతయు, నిర్ధనత్వమును నైయున్నది. బ్రాహ్మణుడు కౌపీనధారి కాక సౌఖ్యలోలుడైన తాను వైశ్యులకుగాని శూద్రులకుగాని శాంతియ్య వలసినదే. అవసరముండిన సంస్కర్తలు పరశురామురీతి క్షాత్ర బ్రాహ్మణ శాఖను సృష్టి చేయుదురుగాక!

బ్రాహ్మణుడు జాతియొక్క గురువుగా నుండవలెను. ఎవరు బాలవితంతువుల వివాహ నిషేధమునని సంఘాభివృద్ధిని నిరోధించిరో, ఎవరు బాల్యవివాహములచే వితంతుల వృద్ధిజేయుదురో ఎవరు స్త్రీవిద్య నొల్లరో, ఎవరు సర్వవిధముల సంఘ దౌర్బల్యమునకు సాధకులగుదురో, వారితను యొక్క ధర్మమును నెరవేర్చు వారుకారు.

క్షీణించు చుండిన బ్రాహ్మణ్యముపై మొదలు బుద్ధుడు లేచుగు పోటు చెయించెను. అనేకుల బౌద్ధమతాన్ని ఆశారము సన్యాస సన్యాసిమ అగుటచే మిగిలిన వారు సామాన్యులగుటచే దేశమందు మఱింత చీకటి కప్పకొనెను. హిందువులకు సన్యాసము ముఖ్యముగాను వారికి గృహస్థ ధర్మమే శ్రేష్ఠమయ్యెను. శ్లోకముచు నించుకవర్ధమడయ్యెను.

శంకరాచార్యుల కాలమందు కపటకాషాయ వేషములు నోమం తినముకు కాపాడుటకై విశేషమయ్యెను. బ్రాహ్మణ త్యాగవర్తనములు పూర్తిగా మాయమయ్యెను.

శంకరాచార్యులు బ్రాహ్మణత్వమునకు మారుగా బ్రాహ్మణులకు గౌరవము నిప్పించెను. తీర్థస్థలములు పాపస్థలములయ్యెను. అజ్ఞానమునకు, మూర్ఖమునకు జనులు లోబడిరి.

ముసల్మానులు తమ సార్వజనిక మతముతో వచ్చి ప్రజలలో బలవంతముగా ప్రచారముచేయ మొదలిడుటచే బ్రాహ్మణులకు మఱింత జనులు లోబడక పోచ్చిరి.

బ్రాహ్మణులు చేయువానిని బ్రహ్మ యిప్పుడు మార్పుచేయ దొడగెను. అనేక శతాబ్దముల పిమ్మట అతడు మనకు సమానమైన నాగరికతతో సంబంధము కలిగించెను. పాశ్చాత్యులకిక్కి యుగ్భతమైనది. వారు మనల దుర్దశలో నదేమి తలచినను మనలో స్వాతంత్ర్యేచ్ఛను బుకికొల్పు చుండు. అనేక శతాబ్దముల నుండి కల్గినపున బానిసతనము మాయమగు చున్నది. సనాతన మతమయొక్క నిముక్తికై యేర్పడునది. ఈ నూతన శకమందు గృహస్థ ధర్మమును బోధించు బ్రాహ్మణమతము ప్రపంచో ద్ధరణమునకై పాటుపడుటకిక నింతర సంతోషము నిచ్చును.

ఉచితము　　ఉచితము.

అందఱకు నుచితముగా బంపబడును.



ఈ గ్రంథము నందు శరీరవ్యాయామ విషయములు పూర్తిగా వివరింపబడినవి. ఇందు నాయొక్కయు, నాశిష్యుల యొక్కయు పెక్కు పద్ధతులను సూచించు ఛాయాపటములు గూడ గలవు. దీనిని సమగ్రముగ పఠించిరేని నావ్యాయామ పద్ధతి మీకు బాగుగా బోధపడగలదు. ప్రతిభారతీయుడును తన జీవిత మాత్రమున నూతనోత్సాహమును శరీర వ్యాయామ శక్తియు కలిగి తీరును. తపాలా ఖర్చుకు మాత్రము రు 0-2-0 అణాల స్టాంపులు పంపిరేని యీ గ్రంథమును వెంటనే పంపబడును. మీ జీవిత యాత్రయందు విస్మరించకయుండు మార్పుగలిగి తీరును. ఈ సమయము పోగొట్టుకొనవద్దు. ఈ విషయముపై చిత్తముంచు మంచి లేఖను వ్రాయుడు. దీనిజదవి బలమునారోగ్య బలము ననుభవింతురు గాక.

ప్రొఫెసర్ యం వి కృష్ణారావు అఖిల భారతీయ శరీర వ్యాయామ మార్గదర్శి, పోస్టు, బసవనగుడి, బెంగుళూరు (సిటీ)

సహకార సంఘ సభ హైదరాబాదు

అధ్యక్షులగు బి. ఎ. కాలిన్సుగారి

ప్రారంభోపన్యాసము

పదునాలుగు సంవత్సరముల కాలమునుండి సహకారోద్యమముతో నాకు సంబంధము గలదు. ౧౯౧౫ నుండి ౧౯౧౯ వరకు బెహారు, ఒరిస్సా రాష్ట్రమున ఏతత్కార్యాధ్యక్షునిగ పనిచేయుచున్నాను. సమ్మేళిత పరిశ్రమల శాఖాధ్యక్షునిపై బిహారు ఒరిస్సా రాష్ట్రీయ సహకార బ్యాంకు డైరెక్టరుగ నుంటిని. ఇచటికి రాక పూర్వము దక్కనుయొక్క కార్యదర్శి పదవి నిర్వహించితిని. భారత దేశమునందిట్టి యను భవము సంపాదించిన పిదప యీ యుద్యమము స్వభావముగల వారికి చాల మేలొనగూర్చునను నమ్మ కము కలిగినది. సహకార సంఘముల చట్టము నిరి కొలది ప్రవేశ పెట్టబడెనదని జ్ఞప్తియుంచుకొన వలయును.

నేనిప్పుడు రైతుల సహకార సంఘములగూర్చి చర్చించెదను. ఈ సంఘములు భారతదేశమున చాల గలవు. మన రాష్ట్రమున వీనిసంఖ్య కొంచె తక్కువలేదు. కాని ఈ మహాసభకు రాష్ట్రమునందున్న ఇతర విధము లగు సంఘములతో సంబంధమున్నది. వానిసంఖ్య స్వల్పమే. అయినను అవి చాల ప్రాముఖ్యము గలిగి యున్నవి. ముఖ్యముగ ప్రభుత్వ కార్యాలయములందు గల సంఘముల సంఖ్య ౧౫౦; సభ్యులసంఖ్య సుమారు పదివేలు. వీనిలో సుమారు నూరు సంఘములు హైదరాబాదు, సికింద్రాబాదు నందుగలవు. ఆ సంఘ ముల ప్రతినిధులీ సభయందు గలరని నమ్ముచున్నాను. ఈ సంఘములు స్వల్ప జీతములు పొందు ఉద్యోగు లకు సహాయ పడుటకును, వారిని మితవ్యయులుగ జే యుటకును ప్రోత్సాహించుచున్నవి. వానిని సక్రమ ప ద్ధతులపై నడిపిన సభ్యులకు ఇతర విధముగ కూడ యు పయోగ పడగలవు. ఈ కార్యాలయ సంఘములు సులభముగ అప్పులు ఇచ్చు యంత్రములని అనిపించెదరు. గొప్ప మానభ్యుడి పొందువారికి విశ్వ యమున అభిరుచిలేదు. ఈ రీతి తలంచుచున్నంత వరకు సంఘములు వృద్ధిజెందనేరవు. స్వల్ప జీతము లు పొందు యుద్యోగులు తప్పు మిత్తిపై అప్పులు పొందు మార్గమని తలంచెదరు. తీసికొనిన అప్పు తమ కష్టముల వలన తీర్చలేదని చెప్పుటకు ప్రయత్నించు చుందురు. ఆ కార్యాలయము నందలి కొందఱు అను మాన పడుచుందురు. నాకు వాటాలు గైకొనినను, నిలువ యుంచినను, ఆదాయమో లేక దానమో యని తలంచెదరు. ఇట్లు చనదాయుంచుండుట తగదు. సంఘ ములవలన అందఱు లాభము పొందుటకై తలంచవల యును, ధనవంతులు వాటాలు కొనినచో, అందు ధన ము నిలువయుంచినచో సహాయ పడవలయును. ఇంతి యకాక వారు సంఘముయొక్క కార్యభారము నిర్వ హించ వలయును.

నేను బిహారు, ఒరిస్సాయందు సహకార సం ఘములకు అధ్యక్షునిగ నియమింపబడగ ఎన్నియోసంఘ ములు నిస్సహాయస్థితియందు జూచితిని. చక్కని ఏర్పా ట్లు లేకుండెను. సభ్యులనుండి వసూలు కాబడిన మూల ధనము స్వల్పము. నిలువ లేకుండెను. అప్పులు కేంద్ర సంఘము నుండియో లేక అధికారేతర సభ్యులనిలువ మొత్తము నుండియో ఇవ్వబడు చుండెను. అప్పులు తీర్చుటయందు శ్రద్ధ జూపరు. చాల అప్పు బాకీ బడి యుండెను. రెండు సంవత్సరముల అనుభవము పిదప నేను కొన్ని సంస్కరణములు చేసితిని. దాని వలన లాభము కలిగెను. ఈసంఘములు వేరొక సంఘము నుండి అప్పు గైకొనుటయు, అధికారేతర సభ్యులధనము నిలువయుంచుటయు, కూడదని ఆజ్ఞాపించితిని. కనుక అనేక సంఘముల స్థితిచక్కబడ జొచ్చెను. అప్పులిచ్చు టకు ధనములేనందున ధనవంతులగు వారు ద్రవ్యమునుం చి సంఘ కార్యములయందు శ్రద్ధ గైకొన జొచ్చిరి. హెచ్చు మొత్తములు అప్పు లివ్వకుండుటయు, మిత వ్యయము చేయుటయు, ఇతర కార్యములు చేయుట కును పూనుకొనిరి. ధర్మ ఫండు నుంచుచు, విద్యకొరకు సహాయ పడుటకును, తీర్మానించుకొనిరి. ఏయుద్యో గి అయినను తన అధికారిపేర నిర్ణీత మొత్తము తాను తీసి కొనిన అప్పుకొరకు కొట్టుకొనుటకు యజమానునకు వ్రాసి యివ్వవలయును. ఇందువలన కోశాధికారికి ప్రతి కిస్తు నిర్ణీత సమయమున ముట్టుచుండెను.

ఈసంఘములు మూడు నెలల కొకసారి లెక్క లు తనిఖీచేయుటకు సమావేశమగుచుండెను. మూడు నెలల కొకసారి నివేదిక రానిచో సంఘమును రద్దు చేయబ డునని బెదిరించుటచే యెంతయో మేలుకలిగెను. ఈరీతి పైమూడు పద్ధతుల వలన బిహారు ఒరిస్సా సహకార సంఘములయందు యెంతయో మార్పు కలిగెను. ఈప ద్ధతులు ఇచట ప్రవేశ పెట్టవచ్చును. కాని వీనినిగూర్చి తగు ఆలోచన చేయవలయును.

మీ కార్య క్రమము జూచినచో మీరు మరికొ న్ని విధముల సహకారోద్యమము నడుపుచున్నట్లు తెలి యుచున్నది. హైదరాబాదునందు సహకార పద్ధతిపైన గృహ నిర్మాణమునకు పూనుకొనుటకు వీలుగలదని తోచుచున్నది. నాకు దానిగూర్చి అనుభవములేదని చిం తిల్లుచున్నాము. కనుక నేనేమియు అభిప్రాయమొసగ జాలను. బొంబాయి నగరమున నీసంఘములు గలవు. వారి అనుభవములు తెలుసుకొనుట మేలు. శాఖాధ్యక్షు లీవిషయమై కొన్ని నియములు ప్రవేశ పెట్టనున్నారని తెలియుచున్నది. కేంద్ర ధాన్యాగారము, కేంద్ర వస్త్రా లయము, స్థాపించుటగూర్చి విచారించ వలయును. భారత దేశముయొక్క ప్రతి రాష్ట్రమునందును ఈవిష యము ఫలించలేదు. కార్య నిర్వాహకులు వ్యాపార సూత్రములు నెరింగిన వారుగాక పోవుటచేత ఇట్లగుచు న్నది. ఈసంఘముల పరిస్థితులు చక్కబడవలయునన్న ప్రభుత్వ కార్యాలయము లందుండు సంఘములవలె నేను సూచించిన పద్ధతులు ప్రవేశ పెట్టవలయును. ఈసంఘములకు అప్పులు చాల నిష్ప్రయోజనము. కేంద్ర బ్యాంకు డైరెక్టరులు అనుభవ శూన్యులుండుటచే రైతుల సంఘములకును, నౌకరుల భేదము తెలిసికొనలే కున్నారు.

భారత దేశమున సహకారోద్యమమునందు మేలైన పద్ధతి సంఘములను వేరొక చోటునుండి ఋణ ము తీసికొనకుండ ఏర్పాట్లు చేయుట. రైతులకు ఎరువులు మొదలగునవి సప్లైచేయు సంఘములకీ పద్ధతి అనువర్తించదు, కనుక మెరుగైన కొన్నిలోపములు తెలియ జెప్పితిని.

చందా దారులకు సూచన

ఇంతవరకెన్నియోసార్లు ప్రకటింపబడినను కొందఱు వి. పీలను తిరుగగొట్టుచున్నారు. ఇందువలన మాకనవసర వ్యయము భరింప వలసి వచ్చుచున్నది. తమకు పత్రికనవసరము గుచో మొదటనే ఒక కార్డు వ్రాసిన చాలమేలు జేసిన వారగుదురు. కనుక భాషాభిమానులగు చందాదారులు గమనింప ప్రార్థితులు.

గో. ప. వ్య.

వ్యాఖ్యలు

చీనా పరిస్థితులు

ఇటీవల అందిన వార్తల వలన చీనాదేశమునందు స్వాతంత్ర్యోద్యమ నాయకులు పరస్పరమైత్రి కలిగించుకొనుటకై రాయబారములు జరుపుచున్నట్లు తెలియుచున్నది. ఇది నిజమగుచో చీనా దేశమున కింతకన్న ముఖ్య విషయమింకొకటి యుండబోదు. నాయకులలో చీలికలుండుట చేతనే విదేశీయులు కొంతవరకు నిలువ గలుగుచున్నారు. చీనా దేశమునందిపుడు మూడు బలములు గలవు. ఉత్తరమున చాంగ్ ట్సోలిన్ గారును, కాంటనునందు చియాంగ్ కెయిషెక్ గారును, హాన్కౌనందు యెన్ హిస్యాషాన్ గారును గలరు. వీరిమనస్పర్థలకు కారణము సంఘద్వేషము బోల్షివిక్ వారిని ద్వేషించుటయు నయియున్నది. బ్రిటిష్ ప్రభుత్వము వీరిలోకొందరిని వెనుక నుంచుకొను చుండెను. ఇపుడు వారి రాజనీతికి భంగముకలుగుట తథ్యము. రాయబారములు జరిగిన పిమ్మట ప్రజామహాసభ సమక్షమున ప్రవేశ పెట్టబడునట. డాక్టరు సన్ యటుసేన్ గారి మార్గము చీనా అవలంబించదలచినచో నాయకుల యందు మైత్రికలిగించి ఏకముఖమున స్వాతంత్ర్యము బడయుటకై ప్రయత్నించుట శ్రేయస్కరము.

చీనా బాలుర దుర్దశ

విదేశీయులచే చీనాదేశము [illegible] పడుచున్న క్రూర కార్యములలో కార్ఖానసమస్య నొకటి. ఇటీవల డాక్టరు యమ్. రాబర్ట్సన అనుచారీ విషయము ప్రపంచమునకు వెల్లడిచేసిరి. ఎన్నియో కర్మాగారములయందు బాల్యదాసుల ఆర్తనాదములు వినబడునట. అయిదు సంవత్సరముల చిరుత ప్రాయముగల బాలురు తల్లి యొద్దనుండి గొంపోబడి కర్మాగారములయందు చేర్చబడుచున్నారట. ప్రత్తి యంత్రశాలలయందు పదిసంవత్సరముల వయస్సుగల బాలురచే పదిమూడు గంటలు పనిచేయించెదరట. స్త్రీలు, పిల్లలు, అనారోగ్య కరమగు కర్మాగారములయందు పదియారు గంటలు పనిచేయింప బడుచుండిరి. ఇట్టి సహింపరాని కష్టము లెదుర్కొనుటచేత నేడు చీనాజాతి ఘన స్వామ్యము [illegible] వది!

సహకార సంఘసభ

ఈమహాసభ యొక్క ప్రథమ సమావేశము రెండు దినములు జయప్రదముగ జరిగినది. రావుబహాదుర్ సామల వేంకటరెడ్డిగారు సూచించినటుల దేశాభివృద్ధి కరములగు ఉద్యమములలో సహకారోద్యమము నొకటి. ఐకమత్యము. సాహుకారుల బారి నుండి తప్పుటయు, పరిశ్రమల నుద్ధరించుటయు, దీని వలన కలుగుచున్న ఫలములు. సభాధ్యక్షులగు బి. ఎ. కాలిన్సుగారు ఈ యుద్యమమునందు తమకుగల అనుభవము సూచించుచు ప్రభుత్వ కార్యాలయముల సహకార సంఘముల సంస్కరించ వలయునని వాక్రుచ్చిరి. వారనుభవముపైన సూచించిన విషయములు అమలునందుంచుట శ్రేయస్కరము. సహకారోద్యమము వలన ఉద్యోగులకు సులభముగ అప్పులు చిక్కుచున్నవి. పరిశ్రమలు తలయెత్తు చున్నవి. నామమాత్రావశిష్టమయిన పరిశ్రమలు వృద్ధి జెందినవి. ఇదేవిధముగ ఇత్తడి వెండిపాత్ర సామానులును, వస్త్రములును, కలపపనులు, మొదలగునవి దినదినక్రమము పూర్వస్థితికి వచ్చుచున్నవి. రైతుల కొఱకుకూడ సంఘములు స్థాపింపబడినవి. కానివారు విద్యాశూన్యులగుటచే తగురీతి లాభము పొందుట లేదు. నిర్ణీత తేదులయందు ధనము చెల్లించవలయునని వారు భయపడి రేపు మాపు చెప్పినను వూరుకుండి తుదకువారి ఆస్తులకు దాడితెచ్చు సాహుకారి వద్దకే పోవుచున్నారు. ఈఅజ్ఞానము విద్యవలన తొలగిపోవుగాక!

బ్రిటిషు ఇండియా యందు ధాన్యపు సంఘములు, ఎరువు సంఘములు, పశువుల సంఘములు మొదలగునవి గలవు. రైతుల ధాన్యము పంటలపైన చౌకధరలకు సాహుకారులచేజిక్కకుండజేసి మంచి ధరలకు వారు అమ్మి ఆలాభము సంఘమువారు పొందుదురు. ఈరీతి వ్యవసాయకుల కవసరమగు ఎరువులు, పశువులు, చౌకధరలకు విక్రయించ బడుచున్నవి. గృహనిర్మాణ సంఘములు కూడ గలవు. ఇట్టి సంఘములు హైదరాబాదునందు స్థాపించుటకై సభవారు తీర్మానించుట యెంతయు శుభసూచకము.

ఈ సహకార సంఘముల వలన ఐకమత్యము కలుగుటయేగాక, సభ్యులు దేశాభివృద్ధి కరములగు ఇతరవిషయము లెన్నియో జేయుచున్నారు. ఇట్టి యుద్యమము నిజాం రాష్ట్రమునందు విరివిగా వ్యాపించును గాక యని కోరుచున్నాము.

హైదరాబాదు సహకార సంఘ మహాసభ

కార్య క్రమము

ఈ మహాసభ ప్రథమ సమావేశము రెడ్డిబోర్డింగు నూతన భవనమునందు సోమవారము ఉదయము ౧౧-౩౦ గంటలకు జరిగినది. సుమారు నూరుమంది ప్రతినిధులు వచ్చియుండిరి. కొందరు అధికారులు వేదికపై నలంకరించి యుండిరి. ఆహ్వాన సంఘాధ్యక్షులు స్వాగతోపన్యాసము ఒకరితో చదివించిరి. ఆది కొంత [illegible] యని [illegible] అ యుపన్యాసము ముద్రించబడలేదు. పత్రికా ప్రతినిధుల కేర్పాటు జేయలేదు.

ప్రభుత్వ సహకార్యకర్తలగు యమ్. యమ్. మొహిదీ సా॥ బి. ఎ. కాలిన్సు (వాణిజ్య పరిశ్రమల శాఖాధ్యక్షులు) గారిని అధ్యక్షులుగ నుండుటకు ప్రతిపాదించిరి. వీరికి సహకారోద్యమము నందు మంచి అనుభవము గలదనియు తెలిపిరి. రావుబహదూరు సామల వెంకటరెడ్డిగారు అనుమోదించుచు దేశమున కనేక యుద్యమములు గలవనియు, ఒకటి బాల భటోద్యమము, రెండవది సహకారోద్యమము, అనియు, దీని వలన దేశ మభివృద్ధి జెందుననియు, మొదటిది బాలురు బాలికల కొఱకనియు, రెండవదియు యువకులును, పెద్దల కొరకనియు నొక్కి చెప్పిరి. అనంతరము కాలిన్సు గారధ్యక్ష పీఠ మలంకరించిరి. కొత్వాలు వేంకట రామారెడ్డిగారు అధ్యక్షుని పుష్ప మాలలచే సత్కరించిరి. అధ్యక్షులు ప్రారంభోపన్యాసము ఇంగ్లీషునందు జదివిరి. దాని ఉర్దూ ప్రతులు సభ్యుల కందజేయబడెను. దీనిని పిమ్మట గుల్బర్గా విద్యాశాఖ ఇన్స్పెక్టరులగు సజ్జాదు మిర్జా సా॥ జదివిరి. అంతటితో ప్రథమ దినచర్య ముగిసెను. సాయంత్రము 3 నుండి ౬ వరకు విషయనిర్ధారణసభ జరిగినది. నిన్న మంగళవారమునాడు తీర్మానములు చర్చించి ఆమోదింపబడినవి. ఇవి రాబోవుపత్రికలో ప్రకటించుటకు ప్రయత్నించెదము.

దీనాపూరు కలహము

పట్నా సమీపమునయున్న [illegible] గ్రామమున గోవధ గూర్చి కలహము జరిగెను. హిందువుల గుంపులలన ఒక మహమ్మదీయ స్త్రీ చనిపోయెననియు, ముగ్గురు ముసల్మానులకు గాయములు తగిలెననియు, తెలియుచున్నది. ఒక హిందువు మహమ్మదీయునిచే చంపబడెను. పోలీసువారు తుపాకులు కాల్చిరి. ఇద్దరు హిందువులకు గాయములు తగిలెనవి.

సుభాష చంద్రబోసు

వీరు తలిదండ్రులతో సహా [illegible] నెల ౧౧ వ తేది [illegible] మగ నున్న [illegible] నెలల [illegible]

ప్రస్తుత హిందూ సంఘము

[illegible] మహా మహోపాధ్యాయులను [illegible] ప్రమాణ [illegible] హిందూ సంఘము [illegible] సంస్కరించుటకు [illegible] గల అస్పృశ్యులు, స్త్రీలు, [illegible] విదేశముల [illegible] హిందూ మతము [illegible] ప్రయత్నించెదము. [illegible] ఒక సంఘము స్థాపింపబడినది. [illegible] అనుమాన [illegible] ప్రచారము చేయుదురు.

గోలకొండ పత్రిక
ప్రభవనామ సంవత్సర జ్యేష్ఠ శు॥ ౧౫
బుధవారము

హిందూసంఘ సంస్కార మహాసభ

హైదరాబాదులో మొన్న జరిగిన యీ అఖిల హిందూ సంఘ సంస్కార సభా చర్యలు వేరుచోట ముద్రింపబడి యున్నవి. ఈ మహాసభ యుత్కృష్టముగా జయప్రదముగా జరుపబడెననుటలో సందేహము లేదు. సభా భవనము నగరవాసులచేతను, జిల్లాలనుండి వచ్చిన ప్రతినిధులచేతను పూర్తిగా నిండియుండుట ప్రజలందు గలుగుచున్న మార్పును సూచించుచున్నది. మరియు సభా తీర్మానములను శ్రద్ధతో విని వాని నామోదించుటలో మన రాష్ట్రీయ జనుల సత్వరాభివృద్ధిని సూచించుచున్నది.

మహోన్నత సంఘాధ్యక్షుల యొక్కయు, అధ్యక్షులవారి యొక్కయు, ఉపన్యాసములు నవబోధ ప్రదములైనవి. అధ్యక్ష సంఘాధ్యక్షులైన శ్రీయుత రామచంద్ర నాయకు గారు హైదరాబాదులోని పరిస్థితులను, ఇచ్చట్లు రాజకీయ సభలను చేయరాదనియు, తమ కెట్టి నిర్బంధ శాసన విధానములందు విశేషాధికారములు గాపాడుచున్నారో సూచించిన విషయములన్నియు ముఖ్యముగా గమనింప దగినవి. అధ్యక్షులవారగు సరదార్ శేవి చోటా రాం గారి యుపన్యాసము గంభీర భావగర్భితమైనది. ప్రతివాక్యమును దీర్ఘాలోచనకు తావిచ్చునది. బ్రాహ్మణుల ధర్మమును వారు జూపి నిష్పక్ష విషయములు వారు స్వయముగా బ్రాహ్మణియగుటచేతను, సత్యాధారములగుటచేతను వాను సిరసింపబడక ప్రశంసింపబడెను. “బ్రాహ్మణత్వమునకు మారుగా నెప్పుడు బ్రాహ్మణులే సంఘనాయకులయ్యెనో యప్పుడే పతన మారంభమయ్యెను” ఇత్యాదివాక్యము లెంత తీక్ష్ణముగా నున్నను వానిలోని గంభీర భావమును గ్రహించుట యవసరము.

ఈ నవ సంస్కార మహాసభా తీర్మానములు అనేకములు హిందూస్థానమందన్ని ప్రాంతములందును జరుగుచున్న సంస్కార సభలలో ప్రవేశపెట్టబడి సాధారణముగా నామోదింపబడునట్టివి. స్త్రీ విద్యా వ్యాపకత్వమును గురించినట్టియు, సర్వజనైక్యతను గురించినట్టియు, అస్పృశ్యతా మద్యపాన బాల్యవివాహ శుల్కాది దోష నివారణ విషయికముల గురించినట్టియు, మున్నగు తీర్మానములు సర్వసాధారణములైనవే. ఒకటి రెండు తీర్మానములు విశేషముగా చర్చింపబడెను. అందు విధవా వివాహ మొకటి. దీని విషయమై విశేష కాలము వాదోపవాదములు జరిగెను. తుదకు బహుజనాంగీకారముగా విధవా వివాహము అందు ముఖ్యముగా బాలవితంతూ వివాహములు అంగీకరింపబడెను.

హైదరాబాదు రాష్ట్రమునకు సంబంధించిన తీర్మానములు సభవారు చేయుట చాల యుక్తముగా నున్నది. ప్రైవేటు పాఠశాలల శాసనమును, బహిరంగ సభల నిరోధించు శాసనమును, రద్దు చేయవలయునని యీ సభ కోరెను. “గ్రంథాలయ వార్షికోత్సవముల నాపివేసినందులకు సభవారు తీవ్రముగా నాక్షేపించుచున్నారు” ఈ తీర్మానము సూచ్యార్థము సభల విషయమైనది. గ్రంథాలయ సాహిత్యమును రాజకీయమునకే సంబంధము నులేదు. బరోడా వంటి సంస్థానమీ యుద్యమమునకు చేయుచున్న సహాయము బ్రిటిషిండియా యందును కానరాదు. ఇట్టి వానిని నిరోధించుట జ్ఞానమును నిరోధించుటయై యున్నది. ఈ నిరోధనము నుండి రూఢకని సభ కోరుట చాలసమంజసము.

క్షైతుకన్యల్ని నిరోధించు శాసనమును గురించి మా పత్రికలో నిదివరకే మా యభిప్రాయము నిచ్చియుంటిమి. ఇది చాలా యవసరమైనది. దేశమందిమూలమున ప్రబలిన సామరికసమును ఫలవంతమగు మార్గములందు ప్రసరింప జేయుట దేశదారిద్ర్యమును పోగొట్టుటయగును.

మొత్తముపైన తీర్మానములన్నియు దీర్ఘ సమాలోచనా ఫలితములని చెప్పవచ్చు. సభాకార్య క్రమములు చక్కగా జరిగెను. కాని వానినాచరణ యందుంచుట యొక్కటి మిగిలినది. ఇచ్చట మం లోపము విశేషము చేయుట సులభముగా చెప్పవచ్చునుగాని యొక్కటి క్రమముగా దీక్షతో నాచరించుట కష్టము. యందలి కార్యదీక్షకు మనము ప్రాముఖ్యత నొసగువలెను మరకు గారి వముకలుగ. ఈ సభవారు దేవి చౌధురాణి గారియధ్యక్షతతో జరుపుటచే నీరాష్ట్రవాసులలో గొప్ప సంచలనము కలిగించిన వారైరి.

సభాకార్యక్రమము విశేషభాగము ఉర్దూలో జరిగెను. కాని కొందరు మహారాష్ట్రీయులు మాట్లాడుటచే మహారాష్ట్రేతరులకుత్సాహ భంగమయ్యెను. సభయందు హిందూస్థానిలో నుపన్యాసములు జరుగవలెనని కొందరి యాందోళనముకూడ జరిగెను. ఇట్లు ప్రత్యేక భాషా పక్షపాతము సభవారు చూపకుండిన చాల మేలుగా నుండెడిది. ఈ సభకు పూర్వము కొన్ని సంవత్సరములీ సభలు జరిగియుండలేదు. ఇకముందిట్టి లోపము లేకుండునట్లుగా క్రమముగా సభలు జరుగునని నమ్ముచున్నాము. ఇంతియకాక యీ సభయందు మహారాష్ట్రులు తీసుకొని సంపూర్ణ శ్రద్ధ ఆంధ్రులు తీసుకొనక పోవుట శోచనీయము. ముందు సభలందైనను ఆంధ్రులుత్సాహముతో విశేష సంఖ్యాకులుగాపోయి శ్రద్ధవహింతురని నమ్ముచున్నాము.

టెలిగ్రాఫు చార్జీల తగ్గుదల

ఇంతవరకు ఉపయోగింపబడిన ప్రకారము విదేశములకు పంపబడు టెలిగ్రాఫుల చార్జీలు తగ్గించుటకు భారత ప్రభుత్వమువారు తీర్మానించి యున్నారు. ఇంగ్లండుకు తంతివార్త మాటకు ౧–౨–౦. లు ఈ రేటు జూలై నెల ౧౦ వ తేది నుండి అమలులో వచ్చును.

శ్రీనివాస శాస్త్రిగారు

ఈ నెల ౧౧ తేదీ గౌరవనీయులగు శ్రీనివాస శాస్త్రిగారు దక్షిణాఫ్రికాకు పయనమయిరి. సరోజినిదేవి మొదలగు దేశీయ నాయకులు రేవువద్దకువచ్చి శాస్త్రిగారిని సాగనంపిరి.

విజయనగరము దివాను

ఇంతవఱకు కాలేజి ప్రిన్సిపాలుగనున్న మామిడిపూడి వెంకటరంగయ్యగారు ఈ నెల ౫ వ తేది నుండి దివానుగా నియమింపబడిరి.

బ్రహ్మలో బానిసత్వము అంతమొందుట.

నాలుగు నెలలనుండి బానిసలు విడుదల చేయబడిరి. వచ్చే శీతకాలమున ఇంకను నాలుగువేలు బానిసల నుండి విడుదల చేయబడుదురు. హుక్కవాంగు వాలీలో విడుదల చేయబడినవారి సంఖ్య ౩౪౪౭

తిలకుగారి స్మారకచిహ్నము

విఖ్యాత దేశనాయకులును, స్వాతంత్ర్యోద్యమ సాధకులునగు లోకమాన్య బాలగంగాధరతిలక్ గారు బొంబాయినగరమున కీర్తిశేషులయిరి. వారి దహన సంస్కారము చౌపాటీసందు జరిగినది. అచ్చట స్మారకచిహ్నము నెలకొల్పుటకు నాయకులు తీర్మానించిరి. ఈ స్మారకచిహ్ననిధికి భారతీయులందరును తోడ్పడ వలయునని శ్రీమతి సరోజినీ దేవిగారు విజ్ఞప్తి ప్రకటించి యున్నారు

ఆరవ హిందూ సంఘ సంస్కార సభ

అమర్దాదు నెల ౬, ౭ తేదులయందు జరిగినది.

—— తీర్మానములంగీకరింపబడినవి. తీవ్రచర్చలు జరిగిన పిదప విధవావివాహ తీర్మానము అంగీకరింపబడినది.

ప్రభుత్వమువారు గ్రంథాలయ సభలాపిన విషయమున తీవ్రముగ ఆక్షేపింపబడినది.

కార్యక్రమము

వెనుకటిసభ గత ఆదివారమునాడు ప్రేంథియేటరునందు శ్రీమతి సరళాదేవి చౌధురాణి బి. ఏ. గారి అధ్యక్షతన జయప్రదముగ జరిగినది. అధ్యక్షురాలు బొంబాయినుండి మెయిలుబండిలో కలకత్తానుండి వచ్చిరి. నాంపల్లి స్టేషనునందు పలువురు స్త్రీపురుషులు వచ్చి స్వాగత మొసంగిరి. న్యాయమూర్తి కేశవరావు, రా॥ మన్నవ రాయచెట్టి, రా. బ. చింతామణి రామకృష్ణయ్య, మా. హనుమంతరావు, అహల్యాబాయి, వీర రాఘవమ్మగార్లు ముఖ్యులు. సరళాదేవిగారు పుష్పమాలాలంకృతులు చేయబడిరి. పిదప వారు అహల్యాబాయిగారితో డాక్టరు మల్లన్నగారి గృహమునకు బోయిరి.

ప్రేంథియేటరునందు మూడు గంటలవరకే ప్రతినిధులు, ప్రేక్షకులు నిండిపోయిరి. థియేటరు జండాలచే అలంకరింప బడియుండెను. ఇదివరకు జరిగిన సంస్కార సభయందెట్టి యుత్సాహము గానరాలేదు. పత్రికా ప్రతినిధులకు బాగుగ స్థానము లమర్చబడి యుండెను. ఎందరో ప్రతికా ప్రతినిధులు వచ్చియుండిరి. మా స్వతంత్ర పత్రికలలో స్టేట్స్మన్, ఒక మహారాష్ట్రపత్రిక, పేర్కొనదగినవి. సభయందు మహారాష్ట్రుల సంఖ్యయే హెచ్చుగా నుండెను. స్త్రీలు చాల మంది వచ్చిరి.

మహాసభ నాలుగున్నరకు హిందీబాలికా పాఠశాల బాలికల మృదుమధుర గానములతోను, పండిత మహాజన్ గారి వాందేమ ప్రార్థనతోను ఆరంభమయ్యెను. సన్మాన సంఘాధ్యక్షులగు రామచంద్ర నాయకు ఎం. ఏ. బారెట్లాగారు స్వాగతోపన్యాసము ఉర్దూభాషయందు జదివిరి. వారియుపన్యాసము కొంత సేపు మహారాజా కృష్ణప్రసాదు బహద్దరు యేమినుచు స్వల్పసభ నిచ్చిరి. వారిని సత్కరించిన పిదప నాయకు గారు మహారాజా గారి గుణముల ప్రశంసించుచు వారి యనారోగ్యమునకూడ లెక్కసేయక రాష్ట్రాభివృద్ధికొఱకెట్లు నిరంతరము పాటుపడుచున్నారో సభ్యులకు తెలిపిరి. అనంతరము నాయకుగారు ప్రభుత్వమువారు సభల నాటంకపరచుచున్న విషయమును, మతశాఖయందు హిందూపండితుల నియమింపకుంట గూర్చియు నలుల వదివినిపించిరి. వారి యుపన్యాసము జరుగుచుండ ఎన్నియోసారులు కరతాళధ్వనులు చెలరేగెను. సభయందు ఉత్సాహము ప్రబలెను.

అనంతరము న్యాయమూర్తి కేశవరావుగారు అధ్యక్షురాలుగ ఎన్నికొనుచు శ్రీదేవి గారి జీవితము సంగ్రహముగ వివరించిరి. వీరు విఖ్యాతకవిపుంగవులగు టాగూరువంశమునకు జెందినదనియు, ఈమెభర్త గారు విఖ్యాత స్వాతంత్ర్యవాదులగు రాంభుజదత్తుగారనియు, మహాత్మాగాంధిగారి శిష్యురాలయి దేశసేవకై ప్రాణము లొసంగినదనియు సెలవిచ్చిరి. వారి బలపరచిన నాయకు ఎ౦. ఏ. బి. ఎల్. ఎల్. బి. గారును, గోవిందరావు బి. ఏ. బి. ఎల్. దిగంబరదాసు చాంద్రీ హైకోర్టు వకీలు, స. కిషన్ రావు, రా. బ. సామల వేంకటరెడ్డిగార్లు మోదించిరి. పిమ్మట శ్రీమతి సరళాదేవిగారు అధ్యక్షపీఠమలంకరించిరి. సన్మానసంఘ ఉపాధ్యక్షురాలగు అహల్యాబాయిగారు (మిసెస్ మల్లన్న) అధ్యక్షురాలిని పుష్పమాలాలంకృతుల జేసిరి. అనంతరమువారు తమ ప్రారంభోపన్యాసము ఇంగ్లీషునందు చదివిరి.

అధ్యక్షోపన్యాసము మాడపాటి హనుమంతరావు పంతులు గారు ఉర్దూ భాషయందు చదివి సంగ్రహముగ సభ్యులకు తేటపరచిరి. అనంతరము విషయ నిర్ణాయక సభకు సభ్యుల ఎన్నుకొనుటకై సూచింప బడెను. ప్రతి తాలూకాకు సభ్యుడును, హైద్రాబాదునకు ౧౫ గురును, ఎన్నుకొనబడిరి. విషయ నిర్ణాయక సభ గౌలీగూడెము నందున్న ధర్మవీర వామనరావునాయకు గారి గృహమునందు రాత్రి ౯ గంటలనుండి సుమారు ౧ గంట వరకు జరిగినది.

రెండవ దినము

సోమవారమునాడు యుదయము ఎనిమిది గంటలకు మహిళ సభ్యులైన ప్రార్థనతో ఆరంభ మయ్యెను. నాడు ఈ క్రింది తీర్మానములు ప్రవేశపెట్టి ఆమోదింప బడినవి.

౧ ఈ సభవారు వినయ పూర్వకముగాను మహా సంతోష పూర్వకముగను హిజ్ ఎగ్జాల్టెడ్ హైనెస్ పంచమ జార్జి ఆక్రివన్ యము మరియు తమ ప్రభువుగారగు అలాహజ్రతు నిజాంగారి సముఖమునకు వారి యెడ తమకు గల భక్తి విశ్వాసముల వెల్లడిచేయు గౌరవమును బొందుచున్నారు. మరియు నూతన వహించిన శ్రీ అలాహజ్రతు గారియు వారి పుత్రుల యొక్కయు ఆయురారోగ్యైశ్వర్యాభివృద్ధికై పరమేశ్వరుని ప్రార్థించుచున్నారు.

౨ ఈసభవారు రాయ బాల్ముకుంద్ గారు బి. ఏ. కీర్తిశేషులయినందుకు చింతిల్లుచు వారి స్వర్గమలంకరించుటచే సంస్కారోద్యమమునకు కొరత కలిగెననియు తెలుపుచున్నారు, వారి పుత్రులకు తమ సానుభూతి వెల్లడించుచున్నారు.

౩. ఈసభవారు కేశవరావుగారి ఆకాల మరణమునకు మిక్కిలి వ్యసన మొందుచు, కీర్తిశేషులయినవారి సంతానమునకు తమ సానుభూతి వెల్లడించుచున్నారు.

౪ ప్రజాభివృద్ధి కొరకు ప్రాథమిక విద్యను ఉచితముగా నిర్బంధముగా శ్రీ నిజాం ప్రభువుగారు ఫర్మాను ముబారక్ వల్ల ఆజ్ఞ నిచ్చినందులకై ఈ సభవారు ఘనత వహించిన అలాహజ్రతు గారికి తమ కృతజ్ఞతను తెలుపుచు ప్రాథమిక విద్య నిర్బంధముగా నాచరింపబడవలయునని ప్రార్థించుచున్నారు.

ఈపైనాలుగు తీర్మానములు అధ్యక్షురాలిచే ఉపపాదింపబడి ఏకగ్రీవముగ ఆమోదింప బడెను.

౫. స్త్రీ విద్యావ్యాప్తియందు సామాన్యముగాను చాల యభివృద్ధి గలుగుట దేశాభ్యున్నత్యమునకై అత్యావశ్యకమనియు మరియు స్త్రీల ప్రత్యేక పరిస్థితులను బట్టి భారత మహిళా విశ్వవిద్యాలయము (కర్వేగారి) యొక్క విద్యావిధానము ననుసరించి హైదరాబాదు రాష్ట్రమున పాఠశాలల స్థాపింపవలయుననియు ఈ సభవారభిప్రాయ పడుచున్నారు. బాలికా పాఠశాలల తనిఖీకొరకు నాజరు మొహతమిము పదవులందు దేశభాషలు వచ్చిన స్త్రీల నేర్పాటు చేయవలయును.

ఉపపాదకుడు:—రాయ విశ్వేశ్వర నాథ్ గారు

ఆమోదకులు:—రాయ దిగంబరదాసు చాంద్రీ, పండిత గిరిరావు, మాడపాటి హనుమంత రావుగార్లు.

౬. స్త్రీల యభివృద్ధికై హిందువులందు పరదా అలవాటును పరిత్యజించుట అత్యావశ్యకమని ఈ సభవారభిప్రాయపడుచున్నారు.

ఈతీర్మానము అధ్యక్షురాలిచే ఉపపాదింపబడి ఏకగ్రీవముగ ఆమోదింప బడెను.

౭. దేశములో నుండు సర్వ స్త్రీలు ఒరస్పరమైత్రయు ఐకమత్యమును ఎల్లప్పటికి కలిగియుండుటకు దేశాభివృద్ధికై అత్యవసరమనియు మరియు ఆ ఐకమత్యాభావమును ప్రబలముగా నొనర్చుటకు కార్యసాధకములగు పద్ధతుల నవలంబింపవలయుననియు ఈ సభవారభిప్రాయపడుచున్నారు.

ఉపపాదకులు:—దిగంబరదాసు గారు చాంద్రీ.

ఆమోదకులు:—మాడ్గుల రామకృష్ణరావు, శ్రీపతిరావు పల్నాటిక్ గార్లు.

౮. ప్రతి తాలూకా గ్రామమందైనను విరివిగా వందల కొలది గ్రంథాలయములను స్థాపించి ఆ గ్రంథాలయముల నిర్వహణకై సామాన్యముగా నాలుగను దేశభాషా గ్రంథములను స్వభాషా గ్రంథములను, పత్రికలను కొనవలయునని ఈ సభవారు ప్రభుత్వమును వారిని మరియు ప్రజలను ప్రార్థించుచున్నారు.

ఈ తీర్మానము అధ్యక్షపీఠమునుండి యుపపాదింపబడి ఆమోదింపబడెను.

౯. దేశమున దినదినమునకు ఆరోగ్యమును పాడుచేయుచున్న మత్తుపదార్థముల పరిత్యాగము మొదలగు పానములను నివారించుట యొక్క ఆవశ్యకతను ఈ సభవారభిప్రాయపడుచున్నారు.

ఈ తీర్మానము అధ్యక్షపీఠమునుండి యుపపాదింపబడి ఏకగ్రీవముగ ఆమోదింపబడెను.

౧౦. గ్రంథాలయముల సమావేశములను ఇతర సభలను, వాటికేర్పడు నిర్బంధములను ఈసభవారు తీవ్రముగా ఆక్షేపించుచున్నారు.

ఉపపాదకులు:—మాడపాటి హనుమంత రావుగారు.

ఆమోదకులు:—ఎం. నారాయణరావు గారు.

౧౧. తమ బాల బాలికల ఆరోగ్య సంరక్షణ విషయమున శ్రద్ధవహించుటకై హిందూ ప్రజలు విద్యాభ్యాసము ప్రత్యేకముగా దృష్టియుంచుకొనుట తల్లిదండ్రుల విధియని ఈసభవారభిప్రాయపడుచున్నారు, పట్టణము నందు వీలున్నచోట్ల వ్యాయామశాలలు నెలకొల్పి దేహపరిశ్రమకై మంచి యేర్పాట్లు చేయుటకై హిందూసంఘమును ఈసభవారు కోరుచున్నారు. బాలురు చుట్టలు, బీడీలు త్రాగకుండ చేయవలయునని కోరుచున్నారు.

ఈ తీర్మానము అధ్యక్షపీఠమునుండి యుపపాదింపబడి ఏకగ్రీవముగ ఆమోదింపబడెను.

౧౨. హైదరాబాదు రాజ్యములోని విద్యాపరిస్థితులను సంస్కరించు మార్గముల గురించి ఆలోచించుటకై యొక కమీషనును నియమించుట అవశ్య

కని ఈసభవారభిప్రాయపడుచు ప్రజాప్రతినిధుల తో గూడుకొనిన ఇట్టిక విచారణ ఏర్పాటు చేయుటకై ప్రభుత్వమువారిని ప్రార్థించుచున్నారు.

ఈ సభవారు ప్రతి జిల్లాయందొక సంఘము స్థాపించి అందు ఆ జిల్లాయొక్క ఇద్దరు ప్రతినిధుల నియమించి విద్యాపరిస్థితులు గూర్చి సంవత్సరములో పల విచారణ సలిపి అభివృద్ధి మార్గములు సూచించ వలయునని కోరుచున్నారు.

ఉపపాదకులు:—రామచంద్ర నాయకుగారు

ఆమోదకులు:—వెంకటాచలం, బి. నారాయణరావు, విఠలరావుగార్లు.

వ్యతిరేకులు:—న్యాయమూర్తి కేశవరావుగారు.

౧౩. హిందూ సమాజమునందు వాకమల్యము పురికొల్పి, సాంఘిక విషయములందు అభిప్రాయము లు వెల్లడించుట ఆవశ్యకము కాన గణపతి యుత్సవ ములు మొదలగు మత యుత్సవములు జరుపుట ముఖ్యము. కనుక ఇట్టి యుత్సవములు జరుపుటకు ఆజ్ఞ బడయ వలయునను విధి అనవసరము కాన అధికారులచే జరుపబడు నిర్బంధములను తొలగించ వలయునని ఈ సభ వారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

ఉపపాదకులు:—శ్రీనివాస రావుగారు

ఆమోదకులు:—రంగనాథరావు, నారాయణ రావుగార్లు.

౧౪. భిక్షకవృత్తి మాపివేయుట అత్యంత ఆవసరమని ఈసభ వారభిప్రాయపడుచు ఆపాత్రుల కును భిక్షమే వృత్తిగాగల వారికిని దానధర్మములు చేయక దారిద్ర్యపీడితులు కొగలవై పుద్రిప్పి అనాథుల వికలాంగుల సంరక్షణార్థము మంచి ఏర్పాట్లు చేయవలయునని దేశీయుల నీసభవారు ప్రార్థించుచున్నారు.

„వైశ్యకవృత్తి నిరోధక శాసనము" యొక్క చిత్తు ప్రతిని ఈసభవారు బలపరచు చున్నారు.

అధ్యక్షులవారిచే ఉపపాదింపబడి ఆమోదింపబడెను.

ఇంతటితో సుమారు (౧౧) గంటలకు సభ ఆపబడెను.

సాయంత్రము

తిరిగిసభ నాలుగుగంటలకు సమావేశమయ్యెను. కొన్నితీర్మానములపై తీవ్రచర్చ జరుపబడినను యుండుటచే ప్రేక్షకులలో అధికోత్సాహము ప్రబలియుండెను.

౧౫. „ఖాన్గి పాఠశాలల శాసనము„ అను పేరుతో, విద్యాశాఖ వారిచేసుచ ఖాన్గీపాఠశాలలను గూర్చి (ప్రభుత్వ నియమములు) జేసినయొక్క ... క్తిక ఇటంకములు కలిగించునవి గానున్నవి ఈసభవారు ఆనియమములను ఆక్షేపించుచు, నియమములను తక్షణము రద్దుచేయించ వలసినదని ప్రభుత్వమువారిని ప్రార్థించుచున్నారు.

ఉపపాదకులు:—గోవిందరావుగారు.

ఆమోదకులు:—లక్ష్మీనరసయ్యగారు.

౧౬. అస్పృశ్యులని పిలువబడు స్వదేశీయ సోదరుల యభివృద్ధి సంస్కారము సమస్త శీఘ్రపరిష్కారమునకు తగియున్నదని ఈ సభవారభిప్రాయ పడుచున్నారు. మరియు ఈ సభవారు అస్పృశ్యులను భావము నెంచెంచుము ఈశాస్త్రీయము లందరు ముఖ్యముగా హిందూ సోదరులు అస్పృశ్యులను భావమును నుండి వారికిపైకి విద్యావిషయక సాంఘిక సంస్కారములనెట్టి నిమాన్యముల సహాయపరని నమ్ముచున్నారు.

ఉపపాదకులు:—దిగంబరుదాసుగారు చౌద్రి

ఆమోదకులు:—వినాయకరావు, జీవరాలరావు, భాగ్యరెడ్డివర్మగార్లు.

౧౭. క. స్త్రీయొక్క వివాహము ౧౬ సం॥ల వయస్సుకంటె పూర్వమును పురుషుని వివాహము ౨౪ సం॥ వయసుకంటె పూర్వమును కాకూడదని ఈసభవారు తీర్మానించుచున్నారు.

గ. వివాహాది శుభకార్యములందు అవ్యయమును నిరివియుద్ధములగు నితర కార్యములను త్యజించవలయునని ఈసభ వారభిప్రాయ పడుచున్నారు.

చ. కన్యా విక్రయము, వరదక్షిణ మొదలగు ఆచారములు మిగుల హేయములనియు కావున ఈదురాచారములను విడువవలయు ననియు ఈసభవారు తీర్మానించుచున్నారు.

త వివాహమునకు యోగ్యులు కానట్టి వారి వివాహములు ఈడుజోడులేని వివాహములు మున్నగునవి నిషేధనీయములని ఈసభవారు తీర్మానించుచున్నారు.

ఉపపాదములు:—రాయె విశ్వేశ్వర నాథ్ గారు.

ఆమోదకులు:—శంకరరావు, కేశవరావుగార్లు.

ఇతరభాగములు అధ్యక్షపీఠమునుండి యుపపాదింపబడి ఆమోదింపబడినవి.

౧౮ ఈ సభవారు విధవలకు మత విద్యయు, దేశసేవ, జీవనోపాధికితగు ఇతర విద్యలను నేర్పుట కేర్పాట్లు జేయ వలయునని కోరుచున్నారు.

అధ్యక్ష పీఠమునుండి ఉప పాదించబడి ఆమోదింపబడెను.

౧౯ ఈసభవారు విధవలకు వివాహము జేసికొనుటకనుమతించుట ఆవశ్యకమని అభిప్రాయ పడుచున్నారు.

ఉప పాదకులు:—రాయె విశ్వేశ్వరనాథ్ గారు ఆమోదకులు:—వెంకటచలం, గిరిరావుగార్లు. ఆమెండు మెంటు ఉప పాదించినవారు న్యాయమూర్తి కేశవ రావుగారు, కాశీ నాథరావుగారు, రా. బ. చింతామణిరావు వైద్యగారు.

వ్యతిరేకులు:—గోవిందరావు, పుస్తేకరు, కేశవ నారాయణ గార్లు

ఈతీర్మానముపై సుమారు గంటన్నర కాలము చర్చ జరిగెను తీవ్రచర్చ జరిగిన పిదప చింతామణిరావు వైద్యగారు ఆక్షేపములకుతగు శాస్త్ర సమాధానములు చెప్పిరి. రాయెవిశ్వేశ్వర నాథ గారు తమతీర్మానముపసంహరించుకొని ఆమెండు మెంటును ఒప్పుకొనిరి. న్యాయమూర్తి కేశవరావుగారిచే ఉప పాదింపబడిన తీర్మానము బహుజన అంగీకృతమయ్యెను.

౨౦. ఈ సభవారు విధవా వివాహ శాసనము శాసన సభవారు ప్రవేశ పెట్టవలయునని కోరుచున్నారు.

ఉపపాదకులు:—కాశీనాథ్ రావుగారు వైద్య.

ఆమోదకులు:—విశ్వేశ్వరనాథ్, నారాయణరావు నకీలు గార్లు

౨౧. ప్రతివర్ణముయొక్క అంతర్గత జాతులందు పరస్పర వివాహ సంబంధములు జరుగుట సమంజసమనియు హిందూ సోదరులెల్లను ఏవిధముగ వివాహములు జరుపుదురనియు ఈసభవారు నమ్ముచున్నారు.

౨౨. ఏకారణము చేతనైనను పతితులై అన్య మతములలో చేరిన హిందువు తిరిగి హిందూ మతమునకును చేరదలచినచో శుద్ధ సంస్కారముచేసి హిందూ ధర్మములో చేర్చుకొన వచ్చుననియు,అట్టివారికి మతాంతరమునకుపూర్వముండు హక్కులన్నియు ఉండవలయునని ఈసభవారభిప్రాయ పడుచున్నారు.

౨౩. ఈసభ ముగిసిన తర్వాత తిరిగి సమావేశ మగువరకు ఇప్పుడు గావించిన తీర్మానములను ఆచరణలో బెట్టు ప్రయత్నములు సల్పుటకై ఈదిగువ పేర్కొనబడు వారిలో గూడిన నొక కమిటీ నేర్పాటు చేయుట అవసరమని ఈసభవారు తీర్మానించు చున్నారు.

న్యాయమూర్తి కేశవరావు, రామచంద్రరావు. మొదలగు వారి పేర్లు సూచింపబడెను. ఇందు అందరు చేరి తోడ్పడవచ్చునని ప్రకటింపబడెను.

౨౪. ఈ సభవారు కాలపరిస్థితులనుసరించి తగు సంస్కారములతో వర్ణాశ్రమధర్మముల పాలనము చేయుట హిందువుల విధియని తలంచుచున్నారు.

౨౫. ఈ సభవారు అనాథుల సంరక్షణార్థము రాష్ట్రమున అనాథ శరణాలయముల స్థాపింపవలయునని కోరుచున్నారు.

౨౬. హిందువుల మత విషయముల గూర్చి విచారించి తీర్మానించుటకు గాను ఒక హిందు అధికారిని నియమించవలయునని కోరుచున్నారు.

౨౭. ఈ సభవారు కళావంతుల సంఘ సంస్కారణ మవసరమని తలంచు చున్నారు. వివాహ యోగ్యులగు బాలికలకు వివాహములు చేసి గౌరవముగ జీవించునట్లు ప్రోత్సహించ వలయునని అభిప్రాయ పడుచున్నారు. ఈ విషయమై సికింద్రాబాదు నందు మానవ సేవాసమితి వారు చేయుచున్న కృషిని అభినందించు చున్నారు.

౨౮. హిందూ సమాజమునకు శాస్త్ర పఠన మావశ్యకము గాన ఉస్మానియా విశ్వ విద్యాలయ కళాశాల యందొక పండితుని చేర్పరుచ వలయునని కోరుచున్నారు.

పై యెనిమిది తీర్మానములు అధ్యక్ష పీఠము నుండి ఉపపాదింప బడి ఏక గ్రీవముగ ఆమోదింప బడినవి.

పిదప నొకరు ఉర్దూలో „హిందువుల స్థితి" గూర్చి పద్యములు చదివిరి అవి సభికుల ఆమోదము బడసెను. తదనంతరము అధ్యక్షులవారు క్లుప్తముగ సభికులకు కృతజ్ఞత దెలుపుచు తమ సంతసము వెలిబుచ్చిరి. ఆహ్వాన సంఘాధ్యక్షులగు రామచంద్ర నాయకు గారు అధ్యక్షులవారికిని, ప్రతినిధులకును, ప్రేక్షకులు, పత్రికా ప్రతినిధులకును, వాలంటీర్లకును, కృతజ్ఞతా వందనములు సమర్పించిరి. సభ రాత్రి సుమారు యెనిమిది గంటలకు సమాప్త మయ్యెను.

గోబలులు

అకోలాయందు మహమ్మదలీ గారిట్లు వ్యాసిరి:—

హిందువులకు కష్టముగా నున్నప్పుడు గోవులను బలియిచ్చి సంతసమాత్రమున మహమ్మదీయ మతమునకెట్టి మేలును చేకూరదు. గోమాంసమునకు నాయంతట నేను భుజింపను. హిందువులు మాత్రము కసాయి వారికి గోవుల నమ్మరు. మేకలను చాకచేసి గోవులను ప్రియముగ పోషించిన లాభమెన్ని దానియంతట ఆరోయె పరిష్కారమగును. కసాయివారి కమ్మబడు గోవులన్నియు హిందువుల నుండియే వచ్చును. కావున గోహత్యకు నాలుగంశ హిందువులే బాధ్యులు.

వ్యాజము.

కడప జిల్లాలో నొక గ్రామమందు నొక చాకలవానికి పాయసమున నిధికి రాగి చెంబులో మొహరయు వజ్రములు దొరికెను. ఆ గ్రామములో నొకడు నూరు రూపాయలకు కొని వర్తకునకు విక్రయించెను. విక్రయించి రెండు వేల రూపాయలు పొందెను. పోలీసువారికి తెలిసి విచారణ సలుపుచున్నారు

గడ్డములు

గడ్డములను పెంచు విషయమున నెక్కుడ ప్రాశస్త్య భావముగల మహమ్మదీయులందు ప్రస్తుతము తురుష్కస్థానమునందును బొంబాయిలోను జరుగు వాద వివాదములు నూతన సంచలనమును గలిగించునవై యున్నవి. మన దేశములోని యువకులు పెక్కండ్రు గడ్డములు, మీసములు లేకుండ నుండుట కిష్టపడుచున్నారు. క్రమక్రమముగా గడ్డములదృశ్యములగుచున్నవి. ప్రాచీన ఆచారములందు పట్టుదలగల మహమ్మదీయులలో గొందరికి మాత్రమే గడ్డములుండుట మనము జూచుచున్నాము. క్రొత్తపంట మొలకెత్తుట యువకులందు గానవచ్చుటలేదు. యౌవనులుగా గనబడవలయుననెడి కోరిక, ముఖమునకు అందముగా నుండు వెంట్రుకల సముదాయము లేకుండ జేసికొనుట, స్త్రీల భావముల యందాదరణ యను మూడు కారణములచే గడ్డములు మీసములను గొరిగించుకొనుటకు జూపబడుచున్నవి. గడ్డముల పూర్వ చరిత్ర చాల రసవంతమైనది. హిందూ దేశమునందు గడ్డమును బెంచుట మత భావములతో గూడుకొని యున్నది. ఋషులు, మునులు, యతులు, మున్నగు మహాపురుషులు జ్ఞానులు ఐహిక సుఖములను త్యజించి ఆముష్మిక విచారమున గడ్డమును పెంచుచుకొనిరి. ఇప్పటికిని దీక్షతో నుండువారు, మంత్రములను జపించువారు, పూజలయందు నిమగ్నులై యుండువారు గడ్డములను బెంచుచున్నారు. ఐరోపా దేశమునందు పూర్వకాలమున రాజకీయ కుటుంబమునకు జెందినవారును, ఎక్కువ ప్రాముఖ్యతె వహించినవారును దప్ప ఇతరులు గడ్డమును బెంచ సాహసించ లేరు. గడ్డమొక పవిత్రమైన వస్తువుగా పరిగణింప బడుచుండెను. గడ్డమును బట్టుకొని ప్రమాణములు చేయుచుండెడివారట. గడ్డము లేనివారు తమమతె గురువుయొక్క గడ్డమును ప్రమాణ సాక్ష్యముగా నుంచెడివారట. గ్రీసు దేశమున పూర్వకాలమునందు మనుష్యునకు గడ్డము సుందరమైన అలంకారమనియు, పురుషత్వమును చాటు వెలలేని చిహ్నమనియు ప్రకటింపబడెను. పాత బైబిలు గ్రంథమునందు (జూ) యూదిమతా దేశస్థులు వ్యసన కారణమున గాని పరుల దాడి వలన క్లిష్టపరుచుకొను సందర్భములందు గాని దప్ప గడ్డము క్షౌరికి బోవుచుండెడివారుట కథాగాథలు గలవు.

స్టాక్రటీసును (గిల్ ముష్టి) ప్రసిద్ధమైన బుగ్గమీసముండెనట. గడ్డమును గొరిగించు పరిమితిని బట్టి వయసు నిర్ణయమగుచుండెనట. రోము దేశములో ౨౧ సంవత్సరముల వయసువరకు గడ్డమును కత్తిరించు నాచారము లేకుండెను. ౨౧ నుండి ౪౯ సం॥ వరకు కత్తెరతో గడ్డమును కత్తిరించి ఆటుపైన పూర్తిగా చర్మము మొదలంటు గొరిగించుకొనుచుండిరి. కత్తిరించ నారంభించునప్పుడు బంధువులు స్నేహితులు ఆహ్వానింపబడుటయు వారు కట్నములు తెచ్చుటయు జరుగుచుండెను. ఇప్పటికిని మన దేశమునందు శూద్రాదులలో మొట్టమొదలు గడ్డము తీయునప్పుడు నిట్లు జరుగుచున్నది. దీనిని క్షౌరపనికట్నమందురు. రోమనులు క్రొత్తగా తీసివేయబడిన గడ్డమును బంగరుడబ్బీయందుంచి దేవతకు పవిత్రముగా నుంచెడివారట. ధనవంతులు గడ్డముల పైన బంగరు వన్నె గల్పించు వివిధ రంగుల రత్నములతో జేసిగా పట్టి విలువగల రత్నాభరణములను నలంకరించుచుండిరట.

మధ్యయుగమున క్రైస్తవులు తమ గడ్డములను గొరుగుకొని కృత్రిమ గడ్డములను ధరించెడివారట. స్పైను దేశస్థులుగూడా నిట్లే చేయుచుండిరట. ఇవి ఫాషనుగా భావింపబడుచుండెను. పాశ్చాత్యులలో మతాచార్యులు గడ్డములు బెంచవలెనా లేదాయను సమస్య చర్చనీయాంశముగా నుండెను. పదవ గ్రెగరీ స్వయముగా గడ్డమును బెంచలేక పోవుటచే మతాచార్యుని గూడ గడ్డమును దీసివేయుమని శాసించెను. కొందరు సన్యాసులు (ఐరోపా దేశము) గడ్డములను బెంచవలయుననియు మరి కొందరు వలదనియు వాదవివాదములు సలుపుచుండిరి. ఈజిప్టు దేశమునందు మొట్టమొదట గడ్డమును గొరిగించుకొనినది దేశపు రాజగు పిసొస్ట్రిస్ అనునతడు. క్రీ. పూ. ౩౦౦ సంవత్సరములప్పుడిది జరిగెననియు ఇందుకు కారణమాతడు తన భార్యను సంతోషపెట్టవలయుననెడి యుద్దేశ్యమని తెలియుచున్నది. పండ్లూడిపోయిన దవడయందు గడ్డమును బుగ్గమీసములను పెంచుట కిష్టపడుచురట. ఎలియున పల్లముగానున్న భాగములందు కత్తి ప్రయోగము సులభ సాధ్యముగాక బాధకరముగా నుండును. మంగలి కత్తుల సృష్టి ఇరువది సంవత్సరముల పూర్వమున్నట్లు యుండినచో దినదినక్షౌర కర్మలు ఇప్పటివలె జరుగకుండెడివి. పూర్వపు స్థితియే యుండినచో గడ్డములయందు జనులకు ప్రీతి అధికముగా నుండును. ఈ ఇరువది సంవత్సరములలో మంచి కత్తులు తయారు చేయబడుటయే గాక సేఫ్టీ రేజర్లు, స్వయముగా క్షౌరము చేసికొను సాధనములు వెలువడుటచే యువకుల కోరిక లీడేరుచున్నవి. పట్టణములందు వలె పల్లెలలో మంగలి వాండ్రకు ఆదాయము గాని, ఫలితముగాని లేదు. దీనికి కారణము మంచి సాధనములను వారు సమకూర్చుకొనక క్షౌరకర్మ బాధాకరముగా చేయుటయే. (ఒక సు)

ఆపట్ల జాగీరులో

బాలికా పాఠశాల

మా గ్రంథాలయ వార్షికోత్సవ సందర్భమున శ్రీయుత పండిత మానపాటి హనుమంతరావు పంతులుగారు స్త్రీ విద్యావశ్యకతను గూర్చి ఉపన్యసించుచు ఈ గ్రామమున బాలికా పాఠశాల స్థాపించ వలసినదని ప్రజలను కోరిరి.

బాలురకే విద్య నవసరము లేదను పురజనులు బాలికల విద్యావశ్యకత నెట్లు గుర్తింపగలరు. వారికి బోధించుట యెంత దుర్ఘటమైన కార్యమో పాఠకులకు విదితమే. ఉత్సవము జరిగి నాలుగు మాసములు అయినను వివిధ ప్రయత్నములచే జేష్ఠ శు॥ ౨ లు నాడు పాఠశాల స్థాపిత మయ్యెను. నేడు ౨౫ మంది బాలికలు విద్య నభ్యసించుచున్నారు. నేటివరకు స్త్రీ విద్యావశ్యకత పురజనుల కెట్లుల బోధింపవలయునని చింతించుచుంటిని. నెలకు రు (౧౦) లు వేతనమునకే ఉపాధ్యాయుడు కుదర్చబడెను. నేను ఉపాధ్యాయుని వేతన మెట్లుల సమకూర్తునాయని విచారింప వలసి వచ్చినది. స్త్రీ విద్యాభిమానులగు మహాశయులు యథాశక్తి సాయమొనర్చి పాఠశాల నిర్విఘ్నముగా జరుగునట్లు చేయగలరని కోరుచున్నాను. తమ వాగ్దానమునుండి రు ౧౦–౦–౦ శ్రీయుత మానపాటి హనుమంతరావు పంతులుగారు చెల్లించిరి.

ఇట్లు

ఉన్నవ వెంకట్రామయ్య కార్యదర్శి

హైదరాబాదు

బజారు ధరలు.

కోడూరపు లక్ష్మీనరసయ్యగారు.

వర్తకులు ఉస్మానుగంజి హైద్రాబాదు.

ధరలన్నియు హాలీలు.

పల్లా — ౧౨౧ శేర్ల తూకం

సేరు—౮౦ తులములు.

(జ్యేష్ఠ శు॥ ౧౪) ధరలు.

పెద్దకందిపప్పు	రు॥ ౬౧ ౦ ౦
చిన్నకందిపప్పు క్రొత్తవి	౬౦ ౦ ౦
నానక్‌రాంబియ్యము	౨౪—౨౬ వరకు
కాశిపిపోడిబియ్యము	౨౯—౩౦ వరకు
యూకాయి పలుకు చిన్నవి	౨౯—౩౨ ,,
చేకునన్న బియ్యము	౨౮—౨౭ వరకు
గవుడబియ్యము	౨౫—౨౬ ,,
పిసోడిబియ్యము	౪౦—౪౫ ,,
అరకోటుబియ్యము	౨౩—౨౯ ,,
రామసాగరాలు పాతవి	౨౩—౨౯ ,,
సన్నమిరిచి	౯౧—౧౦౦ ,,
అరికపప్పు	౧౭—౪౧, ౧౯ ౩ ౦
మినుములు	౧౭—౧౧, ౧౮ ౧౦ ౦
శనగలు క్రొత్త పివరాసి	౧౯—౧౨—౦ ౨౦ ,,
బంకలు	౧౭ ౨౦ ౦
యువశిగోధుమలు క్రొత్తవి	౨౭ ౦ ౦
శరబతిగోధుమలు	౨౫ ౦ ౦
బకాసీగోధుమలు	౩౦ ౦ ౦
మక్కాగోధుమలు	౨౩ ౦ ౦
జలాలియగోధుమలు	౨౭—౨౪ వరకు
పచ్చజొన్నలు	౧౮ ౧ ౦
ఉల్లిగడ్డ	౯—౧౦ ,,
నువ్వులు తెల్లవి	౮౨ ,,
పెసలు పచ్చవి	౩౨ ,,
గడ్డినువ్వులు	౨౯—౭, ౬౦ ,,
నల్లనువ్వులు	౧౮ ౨ ౦
పసుపు	౨౫—౨౭ వరకు
బెల్లము క్రొత్తవి	౨౪—౨౯ ,,
కందులు క్రొత్తవి	౨౮ ౧ ౦
అలుసందలు	
చింతపండు క్రొత్తవి	౨౦—౨౨ ,,
కుసుములు	౨౧ ౭ ౦
మెంతులు శే౧౬	౬—౮, ౩—౭ ,,౦
అమిదం శే౧౨	౩ ౧౦
ధనియాలు శే౧౬	౯ ౦ ౦
పంచిమాసె శే౧౨	౩ ౭ ౦
ఎల్లిగడ్డ శే౧౨	౮—౭, ౮—౧౨ వరకు
నెయ్యి నం ౧. శే౪౦	౬౩ ౦ ౦
నెయ్యి నం ౨ శే౪౦	౫౦ ౦ ౦
అల్లం శే౧౨	౪ ౦ ౦
వెండి తు ౧౦౦	౩౧ ౭ ౦
బంగారం తు॥౧ కి ౨౪	౨౬ ౭ ౦
సావరిను కంపిని	౨౩ ౧౩ ౦
నోటు	౧౩ ౧౩ ౦
హుండీ	౧౩ ౧౪ ౬

రాష్ట్రీయ వార్తలు

ఉప్పల

(ప్రత్యేక విలేఖరి)

ఉపాధ్యాయులసభ

ఈనెల ౧౧ తేదీన హుజూరాబాద విద్యాశాఖ నాజరు సా॥ గారి అధ్యక్షతక్రింద పైసభ జరుగవలసియుండెను. నాజరు సా॥ గారి ఉత్తరువు ప్రకారము సుమారు ౨౦ మంది ఉపాధ్యాయులు ఇచ్చట సమావేశమైరి కాని నిర్ణీతదినమున నాజరు సా॥ గారు కొన్ని సర్కారు పనులవల్ల కరీంనగరమునందు నిలిచియుండుటచే సభ సమావేశము కానులేదు. రాబోవు మొహర్రం సెలవులలో ఇచ్చట సభ సమావేశమగునని తెలియుచున్నది.

హుజూరాబాద

ఈనెల ఇచ్చటి ఆంధ్ర గ్రంథాలయమునకు కార్యదర్శిగా ఎన్నుకొనబడి అత్యాసక్తితో గ్రంథాలయము పనులయందు పాల్గొనుచున్న శ్రీయుత అక్కినేని రామచంద్రరావుగారు ఉద్యోగనిమిత్తము ఇచ్చటనుండి వేరొకచోటికి మార్చబడిరని తెలియుచున్నది. ఈ గ్రంథాలయము యొక్క పంచమ వార్షికోత్సవము త్వరలో శ్రీయుత రామచంద్రరావుగారి అధ్యక్షతక్రింద జరుపబడునని ఆంధ్ర పత్రికలయందు ప్రకటింపబడియుండెను. ఈ కార్యనిర్వాహకులగు శ్రీయుత నారాయణరావుగారికి ప్రముఖులు గ్రంథాలయముపట్ల ఎప్పటికిని శ్రద్ధయున్నవారని నమ్ముచున్నాము. రాబోవు మొహర్రం సెలవులలో జరిపిన మంచిదని మాయభిప్రాయము. గ్రంథాలయాధికారులు ఈ విషయమున ఆలోచించెదరు గాక!

మథిర

(స్వకీయ విలేఖరి)

కాంగ్రెస్

కాంగ్రెస్ ప్రవేశమైనదాది మాయూరి జనులలో ... ము నుండియు ప్రచారము చేయుటకు పరికరములు సిద్ధపరచుచున్నారు. ఈ సంవత్సరము ... విరివిగా విస్తరించున్నారు.

లోకోపకారమునకు సహాయము

... నాంపల్లి హాస్పిటల్ నకు ... ప్రసన్నమునకై ... ప్రోత్సహించుటకు, లాంతర్లు, గడియారాలు వగైరా, లోకకల్యాణ సమ్మేళనమునకు రూ॥ ... ప్రదానము చేయుటకు వాగ్దానము చేయుచున్నారు.

గోకవరము

... నకు సబ్ ఇన్స్పెక్టరు ... శ్రీ కొండ ... నెలలో పనిచేయుచుండిరి కాని నెలలోపల ... ఇచ్చట పనిచేయుచు ... దామోదరము నాయుడు గారిచే పుచ్చుకొనిరి.

విందు

డాక్టరు దామోదరము నాయుడు గారికి ఆస్పత్రి యుద్యోగులచే విందొసగబడెను. వీరు తమ మ్యాటీపై మహబూబునగరము దయచేసిరి.

మాతృభాషావమానము

ఇచట మాధ్యమిక పాఠశాలలో నిజాం కాంగ్రెస విద్యార్థులకు నవరు మొహమీడియు గారి యాజ్ఞప్రకారము తెనుగు మొదటి భాషగా నేర్పబడుచుండెను. కాని ఈసంవత్సరమున నేకారణముననో హెడ్మాస్టరు గారీ యేర్పాటును త్రోసివేసి రెండవ భాషగా మార్చినారు. విద్యార్థులందఱును తమ యసమ్మతిని తెలుపగా, బెదరింపులచే ఉర్దూ మొదటి భాషగా సమ్మతింప బడెనని వినికిడి.

ఈతాలూకా యాంధ్ర ప్రదేశము ఇచటి జనసామాన్యమునకంతయు మాతృభాష తెనుగే మాతృభాషను ప్రపంచమునకెల్ల ప్రాముఖ్యము నిచ్చుచున్న దనుటకు, ఆంధ్ర, ఉస్మానియా యూనివర్సిటీలే నిదర్శనములు కాని హెడ్మాస్టరు గారికి పై యాఫీసరుల యాజ్ఞోల్లంఘన జేయుటయే గాక, ఆంధ్రుల నసమ్మతిపరచుట యందేమి విశేషమున్నదో తెలియదు. కాని యాంధ్ర మాతా యవమానము నిక్కము.

హత్య

శివపురము పటేలు మంగిరెడ్డి గారు హత్యగా వింపబడిరి. పోలీసువారు నేరస్థులబట్టినారు విచారణ జరుగుచున్నది.

హింస

కరకొత్తగూడెము మధ్యలకు నాలుగు మైళ్ల దూరమున నున్నది. అచట ప్రతిసంవత్సరము జ్యేష్ఠ శు॥ ౧౫ లకు "పోలియ్య" జాతర జరుగును. జాతర సందర్భమున వందల కొలది జంతువుల ప్రాణముల దీయుదురు. ౧౭ సంవత్సరము గూడ నచట కోయబడిన జీవహింసను గుఱించి ప్రకటింపబడెను; కాని యిదివరకు జీవరక్షక మండలి కార్యకర్తృకి గురిగాలేదు. ఇప్పటికిని నను సమయము మించలేదు.

దొంగతనము

దొ... నర్సిని కోటా రులో దేవర కదిరప్ప షాపునకు ౧౦౦౦ రు విలువగల బంగారు నగలుదొంగిలింపబడియెనని వినవచ్చుచున్నది.

సూచితము

దేదికంటి రామకథకము. వెల ౦-౨ అణాలు

గ్రంథాలయోద్యమము. " ౦-౨ "

ఈ పుస్తకములు ఒకఅణా టపాల చీటీ పంపువారికి సూచితముగ పంపబడును కొన్నిప్రతులు మిగిలియున్నవి త్వరపడుడు.

గోలకొండ ప్రెస్
హైదరాబాదు.

నాగు గాలించుడు! బాగు గాలించుడు!

సులోచనములు.



మన దేహమునకు మొదటి అలంకార వస్తువేది. ఈ సంగతి మీరెప్పుడైన గూచించితిరా: అట్టి యవ్వేది నన్నువు రోగ నివారణమై దోష నివారణమై గాంచుట కేపను యెల్లరులకు విశదమే గదా.

"సర్వేంద్రియాణాం నయనం ప్రధానం"

కన్నులు! కన్నులు! కన్నులు!

అవి మీ యొగ్యతకెంత హేతు భూతమో అలోచించితిరా? అట్టి కన్నుల యందెట్టి రోగముండి ను చాత్వారము సంభవించునటుండి అత్వరగ వలసి పోవుట, పోటు, నీరు కారుట మొదలగు రోగములను నిర్మూలించు మందు యెద్ది? ఈ రోగములు రూపహాపు చరక సంహితలో చెప్పిన శాస్త్రోక్త ప్రకారము సులోచనములు మావద్ద వ్యజరాక్షలతో దొరుకును.

రావల్ సులోచనములు కంపెని,
జేమ్సు స్ట్రీటు, సికింద్రాబాదు.

నవ్వులగని

ఇది మా హాస్యవల్లరి గ్రంథమాల యొక్క ... పుష్పము. బ్రహ్మశ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహం గారిచే నూతనముగ వ్రాయబడి ... పొట్ట పగులునట్లు నవ్వు పుట్టించు అనేక గాథలు గల యపూర్వ గ్రంథరాజము. ఎల్లప్పుడు ప్రతి యాంధ్రుడు దగ్గర నుంచుకొనవలసిన యుత్తమ స్నేహితుని వంటి యీ గ్రంథము వెల:—

మా గ్రంథమాలా చందాదారులకు పోస్టేజీ గాక రు 1—0—0 ఇతరులకు పోస్టేజీ గాక రు 1—4—0. మా గ్రంథమాలకు చందాదారులు కోరువారు నాల్గణాలు ప్రవేశ రుసుము పంపవలెను. సంవత్సరమునకు 4 గ్రంథములు వెలువడును. ప్రతి గ్రంథమును చందాదారులకు ... రేటున పంపుదుము

మనేజరు
శ్రీ హాస్యవల్లరీ గ్రంథమాల
రాజమండ్రి.

ఉత్తమ గ్రంథములు.

ఇదివరకు పండితులకు మాత్రమే దొరుకు చుండెడివి.

ప్రాచీన కవుల కృతులు.

సాహిత్యకాల్పట్ట పిట్ట సోమనాథకవి వెల ౨—౦—౦
(౫౫౧ పుటల మోటు గ్రంథము)
బ్రహ్మోత్తర ఖండము „ ౧—౮—౦
షట్చక్రవర్తి చరిత్రము ప్రౌఢకవి మల్లారెడ్డి కవి వెల ౧—౦—౦
పద్మ పురాణము „ „ ౧—౦—౦

వెలలన్నియు కల్దారులే.

పలయువారి క్రింది విలాసమునకు వ్రాసి తెప్పించుకొనవచ్చును. మేనేజర్

గోలకొండ పత్రికా కార్యాలయము
త్రూపుబజారు హైదరాబాదు దక్కన్

విత్తనములు

వర్షకాలపు మొలకలు

అన్ని కూరగాయల పుష్పవిత్తనము లమ్మకమునకు మాకడ లభించును. అర్డరులను చేసుకొందుము. తోటలు చేయువిధములు తెలిపెదము. అన్ని విధముల వృక్షముల గూర్చి సలహానిత్తుము. వెలలు కేటలాగు పుస్తకము పట్టిక ఉచితము.

ఎం.ఆర్. సిద్దరామయ్య ఎఫ్ ఆర్.హెచ్.ఎస్ (లండన్)
తో టవ్యవసాయ నిపుణుడు.

సాయినను హార్టికల్చరల్ ఇనిస్టిట్యూట్,
బంగళా ఆఫీసు సమీపము,
౧౫౦. జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు.

ఉపయోగించుడు


"ఇలియాస్ కంపెనీ"

యొక్క

హిందూ దేశమందు మిక్కిలి ప్రశంసింపబడిన, మేలైన, మంచి సువాసనగల, అన్నిరకముల తేయాకు, తేయాకుపొడి ప్రతి దుకాణమునందు దొరకును.

ఏజంట్—గోకుల్దాసు మాస్జీ
౨౫౫ జాఫరుస్ట్రీటు
సికింద్రాబాదు (దక్కన్.)

రబ్బరు స్టాంపులు



మావద్ద అన్ని రకముల రబ్బరు స్టాంపులు చేయబడును.

చాల చౌకగాను శీఘ్రముగాను తయారుచేయబడును సమాచార పట్టిక ఉచితము

మునవార్ కంపెని, రబ్బరు స్టాంపు మేకరు,
చార్మినారుకు సమీపము, మాక్సురోడు,
హైదరాబాదు.

విండీలు

తరగతి తెనుగు సనాతన ధర్మము.
ము శాస్త్రి మందలి అన్ని పాఠశాలలోను చదువబడుచున్న అత్యుత్తమ వేదాంత గ్రంథము. వెల. 1-0-0

హారలాలు (చిత్రకథలు) „ 1-0-0

ములుగు వెంకటరమణయ్య,
ఖమ్మంమెట్టు (నిజాం.

రెడ్డికుల నిర్ణయచంద్రిక.

ఆంధ్రభాషా పోషకులును గోలకొండసంస్థానాధీశ్వరులునగు శ్రీ రాజా రాజేశ్వరరావు బహద్దరు గారు బహుధనము వ్యయముచేసి శ్రీమాన్ శేషాద్రి రమణ కవులు శతావధానులు శ్రీమాన్ పెద్దమందడి వేంకటకృష్ణకవి, మరికొందరు విద్వద్రత్నములతో విపులాధారములతో రెడ్లకులము పుట్టుపూర్వోత్తర సంజాతులని నిర్ణయించి వ్రాయించిన గ్రంథము ముద్రింపబడియున్నది. కావలయువారు క్రింది విలాసమునకు వ్రాసిన సరసమైన వెలకు వీ. పీ. ద్వారా పంపబడును.

గోలకొండ ప్రెస్
త్రూపు బజారు,
హైదరాబాదు దక్కన్.

ఓటో దిల్ బహార్.

(రిజిష్టర్డు)

ఈ ఓటో తైలము చాలకాలమునుండి యుపయోగించుచున్నారు. కాని ఓటో దిల్ బహారు వంటి విశేషముగా అభివృద్ధి బొందినది పరిమళ ద్రవ్యములచే మా తయారీ ... తయారుచేయుచున్నది. కొన్ని మిక్కిలి చేసిన వానిని ... మా కడ దొరకును. ఇంత విశేషమైన పరిమళము లేదు. ఈ అత్తరు దానికి సమానమైనది మిక్కిలి ప్రాపు ...

ఒక డ్రాం బుడ్డి ఒక ఫొరి కు ౦—౧—౦ ...
అర్ధ డ్రాం „ „ „ „ ౦—౬—౦
అర డ్రాం „ „ „ „ ౦—౪—౦

సువాసనగల కొద్దిమాత్రపు ...

ఓటో రోజు.

ఇది మంచి పుష్పములచే తయారు చేయబడినది. గులాబిపూలు మొదలగు కొన్ని మిక్కిలి చేసిన గులాబి పుష్పముల సువాసన వ్యాపించును. (ఒక తులము బుడ్డి వెల రు. ౧—౫—౦) కంపెని.

ఓటో జెస్మిన్.

ఇది మల్లెపువ్వులచే తయారు చేయబడినది. చాల పరిమళము కలది. (ఒక తులము బుడ్డి వెల రు. ౧—౫—౦) కంపెని.

సోల్ ఏజంట్లు:—ది అంగ్లో ఇండియన్ డ్రగ్ అండు కెమికల్ కంపెని, ౧౫౫ జుమ్మామసీదు బొంబాయి.


నిజాంరాష్ట్రము ఏజెంటు:—
పూర్ణదాసు రంఛోడుదాసు
చార్మినారు, హైదరాబాదు.

ప్రభుత్వావసరములు పూర్తిజేయును.

ప్రపంచమునందున్న సంస్థలును డాజ్ బ్రదర్సు కమర్షియల్ బండ్లను వపయోగించును జమైకాలోని కింగ్స్టనునందును, బొంబాయినందును, దక్షిణాఫ్రికాలోని కేపుటౌననందును, తపాల శాఖ వారును ఆస్ట్రేలియా నందలి ఇతర ప్రభుత్వ శాఖలును, ఈ బండ్లను వాడెదరని చెప్పిన తక్కువయే.

బలమైన ఫ్రేములును, స్ప్రింగులును, బలమైన ఇతర భాగములును నుండుటచే చాల ప్రయోజనకారియని మీకే తేటపడును. అందువలన ఇతర రకముల బండ్లకన్న డాజ్ బ్రదర్సు కమర్షియల్ బండ్లు చాల మేలైనవియును, తక్కువ వ్యయమునకే వినియు, ఏల చెప్పెదరు

ఇతర వివరములు కోరువారును, ధరలు తెలుసుకొనువారును, దిగువ విలాసమునకు వ్రాయవలయును.



Meets Government Specifications

Hundreds of public institutions throughout the world employ Dodge Brothers Commercial Cars The Post Offices at Kingston, Jamaica at Bombay, India, at Capetown, South Africa, and several government departments in Australia—to mention only a few

Deep, heavy channel frames, reinforced all-vanadium springs, ample body dimensions, the prodigal use of fine alloy steels and drop forgings—all tell a story of exceptional efficiency. *All tell why* Dodge Brothers Commercial Cars render better and more economical service than most light trucks of much larger *rated* capacity

Dodge Brothers Screen Commercial Car - - -
Dodge Brothers Touring Car - - - - -
Graham Brothers 1-Ton Chassis - - - - - - -
Graham Brothers 1½-Ton Chassis - - - - - - -
Delivered

బొంబాయి సైకలు ఏజెన్సీ

అండు మోటారు లిమిటెడ్.

౫-౨, ౫౩, జేమ్సుస్ట్రీటు,
సికింద్రాబాదు (దక్కన్).

ఢిల్లీగాం — మోటర్ ప్రెస్సు ఢిల్లీనగరం ౨౧౯

DODGE BROTHERS COMMERCIAL CARS

REG. No. N. 45. REG No M. 2185

గోలకొండ పత్రిక.
సుల్తానుబజారు హైదరాబాదు, దక్కన్.
సంవత్సరము చందా రు. ౬-౦-౦
అర్ధసంవత్సరము ,, ,, ౩-౧-౨-౦
విడి పత్రిక ౦-౧-౮

STAMP.

Printed and Published by S. Prathapa Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad Dn.